


నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 పసందాల అక్షరోద్యమం





గురువారం 26-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 282 రూ॥ 6.00





# నైతిక రాజనీతికి ప్రతినిధి తలసాని!

- నమ్మిన నాయకుడి కోసం ఎంత దూరమైన వెళ్ళగలిగే సాహసి!
- ఈ తరం రాజకీయాలలో ఆదర్శవాది తలసాని.
- బీఆర్ఎస్‌లోకి.. తర్వాత వచ్చినా తలసాని ఒక్కడు ఎంతో నమ్మకస్తుడు!
- అవకాశ వాదులు వచ్చారు.. వెళ్లారు!
- తలసాని ఒక్కడే నిటారుగా నిలబడ్డాడు!
- పార్టీ కష్టకాలంలో నిలబడిన తలసాని అసలైన సైనికుడు.






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


## పార్టీ సిద్ధాంతాలకు పెన్నిధి తలసాని!

- ఆ పాత్ర పోషిస్తున్న తలసాని గొప్ప నాయకుడు.
- రాజకీయాలలో అంకితభావం ఉన్న నాయకుడు.
- ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొనే దీరుడు.
- గిట్టని వారు ఎన్ని ఆరోపణలు చేసినా తొనకని నాయకుడు తలసాని.
- పార్టీలో, పాలనలో కేసీఆర్ కు తోడుగా నిలిచిన పాలకుడు.
- పదవుల కోసం వచ్చి పార్టీ ఓడిపోయాక పారిపోయిన వారున్నారు?
- పదవులే పరమార్థంగా స్వార్ధపరులు వెళ్లి పోయారు.
- కేసీఆర్ ఎంతగానో నమ్మిన వాళ్ళలో కొంతమంది మోసం చేశారు.
- పెద్ద పెద్ద పదవులు పొంది కృతజ్ఞతలు లేకుండా జారుకున్నారు.
- పదవులకన్నా నైతికత నిండిన నాయకుడు తలసాని.
- పెత్తనం లేదని కవిత కూడా తండ్రిని కాదని వెళ్లిపోయారు.



- సామాన్య కార్యకర్తగానే తలసాని పార్టీకి సేవ చేస్తున్నారు.
- కేసీఆర్ పక్కన తలసాని లాంటి నికార్సైన నలుగురు నాయకులుంటే చాలు!
- వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ కు తిరుగుండదు!
- బీఆర్ఎస్ కు ఎదురు నిలిచే దమ్ము ఏ పార్టీకి వుండదు.

హైదరాబాద్, నేటిధాత్రి:

రాజకీయాల్లో నైతికత అనే పదం ఇంకా బతికి వుందంటే అందుకు కొందరు నాయకులు కారణం. అందులో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ లాంటి నాయకుడు వుండడం తెలంగాణకు గర్వకారణమనే చెప్పాలి. ఎందుకంటే పార్టీకి కష్ట కాలం వున్నప్పుడు అండగా నిలిచిన నాయకులే అసలైన నాయకులు. అసలైన రాజనీతిజ్ఞులు. పార్టీ కోసం ప్రాణం పెట్టేవారు. అంతే కాని అవకాశ వాద రాజకీయాలు చేసేవారు ఇలాంటి నాయకుల కాలి గోరుకు కూడ సరిపోరు. తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్‌లో చేరినప్పుడు అనేక రకాల విమర్శలు ఎదుర్కొన్నారు. ఆయనను చేర్చుకునే ముందు బీఆర్ఎస్ పార్టీని, ఆ పార్టీ అధినేతను కేసీఆర్‌ను కూడా ఎంతో తిట్టిపోశారు. కాని తలసాని రాజకీయం ఏమిటో? ఆయన గుణం ఏమిటో, తలసాని ఎంత నిబద్ధత కలిగిన నాయకుడో కేసిఆర్‌కు మాత్రమే తెలుసు. అందుకే ఎన్ని రకాల విమర్శలు ఆనాడు తెలంగాణ వాదుల ముసుగులో వున్న వారు చేశారో తెలుసు. అసలు తెలంగాణ వాది కాని తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను క్యాబినేట్‌లోకి ఎలా తీసుకుంటారు? అంటూ ప్రశ్నించారు. కాని అసలు తెలంగాణ ఉద్యమ కారులను అణచి వేయాలని చూసిన వారిని ముఖ్యమంత్రి స్దానంలో కూర్చోబెట్టిన అవకాశవాదులు తెలంగాణ ఉద్యమంలో కూడా వున్నారని నిరూపించుకున్నారు. నిజానికి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఏనాడు తెలంగాణకు వ్యతిరేకం కాదు. తెలంగాణ వద్దని ఆయన ఏనాడు చెప్పలేదు. కాని ఆయన తెలుగుదేశం పార్టీలో వున్నా తెలంగాణ కోసం అంతర్గతంగా ఆయన చేసిన కృషి కేసిఆర్‌కు తెలుసు. అందుకే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వం ఏర్పాటు సమయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆహ్వానించారు. మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ కోసం తెలుగుదేశం పార్టీ ఉత్తరం ఇవ్వడంలో ఆయన చేసిన కృషి కూడా వుంది. అయితే నమ్మిన సిద్దాంతం కోసం, నమ్మిన నాయకుడి కోసం ఎంత దూరమైనా తలసాని వెళ్తారు. అందుకే తెలుగుదేశం పార్టీలో వున్నంత కాలం ఆయన ఆ పార్టీ సిద్ధాంతాలనే మాట్లాడారు. పార్టీలైన్‌లోనే మాట్లాడారు. తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణకు వ్యతిరేక తెలుగుదేశం నుంచి వచ్చేశారు. ఎందుకంటే తెలంగాణలో ఇక తెలుగుదేశం పార్టీ మనుగడ సాధ్యం కాదన్న సంగతి తలపండిన రాజకీయం చూసిన తలసాని ఆ పార్టీని వదులుకున్నారు. తెలంగాణకు సేవ చేయాలనుకున్నారు. అయినా పార్టీ మారినా ఆయన ఏనాడు పాత నాయకుల మీద కూడా ఏనాడు మాట్లాడలేదు. అవకాశ వాద రాజకీయలు ఏనాడు చేయలేదు. తెలుగుదేశం పార్టీ కష్టకాలం వున్నప్పుడు అండగా నిలిచారు. పదేళ్లపాటు తెలుగుదేశం ప్రతిపక్షంలో వున్నా ఆనాడు తలసాని ఆ పార్టీని వదిలిపెట్టలేదు. అప్పుడే తలసాని తెలుగుదేశం పార్టీని వదిలిపెడితే కాంగ్రెస్‌లో కూడా మంత్రి అయ్యేవారు. కాని అలాంటి రాజకీయాలు ఏనాడు తలసాని చేయలేదు. తెలంగాణ వచ్చిన తర్వాత తప్పని పరిస్దితిల్లో మాత్రమే వచ్చారు. అయితే వచ్చిన నాటి నుంచి ఏనాడు పదవుల కోసం ఆలోచించలేదు. పరపతి కోసం ఆలోచించలేదు. హైదరాబాద్ మీద తనదే పెత్తనం కావాలని కోరుకోలేదు. ఎంత ఎదిగినా ఒదిగి వుండే నాయకుడు తలసాని. తన పరిది ఏమిటో తనకు తెలుసు. తనను నమ్ముకున్నవారికి ఎలా న్యాయం చేయాలో తలసానినికి తెలుసు. రాజకీయ చికాకులు ఏనాడు సృష్టించని నాయకుడు తలసాని శ్రీనివాస్ యాదవ్. ఎందుకంటే అవకాశ వాద రాజకీయాల కోసం ఇతర పార్టీ నుంచి వచ్చిన పదవులు పొందిన వారి కన్నా వెయ్యి రెట్లు తలసాని శ్రీనివాస్ యాదవ్ బెస్టు అని చెప్పకతప్పదు. ఎందుకంటే కప్పదాటు రాజకీయాలు చేసిన వారు బీఆర్ఎస్‌లో చాలా మంది వున్నారు. కేసీఆర్ ఎంత నమ్మకం పెట్టుకున్న నాయకులు కూడా ఆయనను విడిచి వెళ్లారు. బీఆర్ఎస్ అదికారంలో వున్నప్పుడు కేసీఆర్‌ను వెతుక్కుంటూ వచ్చారు. బీఆర్ఎస్ అదికారం కోల్పోగానే పార్టీ మారిపోయారు. అవకాశ వాద రాజకీయాలకు తాము ఐకాన్ అనే ముద్ర పడుతుందని తెలిసినా పదవులే ముఖ్యమనుకొని వెళ్లిపోయారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇక భవిష్యత్తులో బిఆర్ఎస్‌కు ఎదురలేదు. తిరుగులేదు. అనుకున్నప్పుడు బీఆర్ఎస్ గూటికి చేరిన అత్యంత సీనియర్ నాయకుల్లో కే. కేశవరావు ఒకరు. కాంగ్రెస్ పార్టీలో ఆయన తన ప్రాదాన్యం తగ్గుతుందని తెలిసిన తర్వాత బీఆర్ఎస్‌లో చేరితే రాజ్యసభ ఖాయమని తెలుసుకొని బీఆర్ఎస్ గూటికి చేరుకున్నారు. వేసుకున్న డ్రెస్సు మడత కూడ చెదరకుండా వున్న నాయకుడు బీఆర్ఎస్‌లో ఎవరైనా వున్నారంటే అది కే.కేశవరావు. ఆయనను వరుసగా మూడుసార్లు కేసీఆర్ రాజ్యసభకు పంపించారు. ఆయన వుండగా ఎవరికీ అవకాశమివ్వకుండా చూసుకున్నారు. అలాంటి నాయకుడు బీఆర్ఎస్ ఓడిపోగానే పార్టీ మారిపోయారు. బీఆర్ఎస్‌లో వున్నప్పుడు ఆయన రాజ్యసభ సభ్యుడు, ప్రభుత్వ సలహాదారుడు, తన కుమార్తె జిహెచ్ఎంసి. చైర్‌పర్సన్, కుమారుడు ఓ కార్పోరేషన్‌కు చైర్మన్ ఇన్ని పోస్టులు తీసుకున్నారు. ఆఖరుకు కేసీఆర్ నమ్మకాన్నే మోసం చేసిపోయారు. అలాగే మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి కూడా అదే పనిచేసి వెళ్లిపోయారు. తెలంగాణ ఉద్యమ కారుడైన మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్యను పక్కన పెట్టి ప్రాదాన్యత కల్పిస్తే ఆయన కూడా ఆఖరుకు పార్టీకష్టకాలంలో వున్నప్పుడు కేసీఆర్‌ను వదిలి వెళ్లిపోయాడు. అవకావ వాద రాజకీయాలకు తానేమీ అతీతుడిని కాదని నిరూపించుకున్నారు. ఇంకా దౌర్భాగ్యమేమిటంటే తన కూతురు కావ్యకు అందర్నీ కాదని కేసీఆర్ లోక్‌సభ టికెట్, బీఫామ్ అందజేసిన తర్వాత పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఎంతో నమ్మకస్తుడిగా సీఎం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద నిండు అసెంబ్లీలో ఆరోపణలు చేసినట్లే చేసి మరీ అదే కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. రాత్రికి రాత్రి కండువా మార్చుకున్నారు. ఇప్పుడు కేసీఆర్‌ను, ఆయన పాలనను తిట్టిపోస్తున్నారు. ఇంతకన్నా దిగజారుడు రాజకీయాలు చేసిన వారు మరెవరూ లేరన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. అలాగే మాజీ స్పీకర్, మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి. తెలుగుదేశం పార్టీని వీడి కేవలం పదవులకోసం బీఆర్ఎస్‌లోచేరి 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో తొలి వ్యవసాయ శాఖ మంత్రి అయ్యారు. కేసీఆర్‌ను అపరభగీరదుడు అని పొగిడుతూ పదవులు అనుభవించారు. రండోసారి స్పీకర్‌గా అవకాశం పొందారు. కాని బీఆర్ఎస్ ఓటమి పాలైన కొద్ది రోజులకే కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. పుట్టింటికి వచ్చినంత సంబరంగా వుందన్నారు. కేవలం తన కుమారుడు రాజకీయ పదవి కోసం పార్టీ మారారు. ఇక కాంగ్రెస్‌లో ఉన్నత పదవులు పొంది, తెలంగాణ రాగానే కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరి, రాజ్యసభ సభ్యుడైన నాయకుడు దివంగత డి. శ్రీనివాస్. ఆయన కాంగ్రెస్‌పార్టీ అదికారంలోకి రాగానే కండువా మార్చుకున్నారు. రాజకీయాల్లో ఆదర్శంగా నిలవాల్సిన నాయకులు అవకాశ వాద రాజకీయాలను వెతుక్కుంటూ వెళ్లారు. ప్రస్తుతం మండలి చైర్మన్‌గా వున్న గుత్తా సుఖేందర్ రెడ్డి లాంటి వారు కూడా తన వారసుల కోసం పార్టీ మారిపోయారు. బీఆర్ఎస్‌లో చేరి పదవులు పొందారు. మండలి చైర్మన్‌గా అవకాశం అందిపుచ్చుకున్నారు. ఒక వేళ మళ్లీ బీఆర్ఎస్ అదికారంలోకి వచ్చి వుంటే మంత్రి కావాలని కలలు కన్న నాయకుడు. కాని ఇప్పుడు తన కుమారుడి తాత్కాలిక రాజకీయం కోసం పార్టీ మారారు. ఆఖరుకు కేసిఆర్ కన్న కూతురు కూడా బీఆర్ఎస్‌ను వీడివెళ్లిపోయింది. పార్టీలో వుంటూనే పార్టీని బజారున పడేయాలని చూసింది. దాంతో పార్టీ సస్పెండ్ చేసేలా రాజకీయం చేసి, తనను పార్టీ నుంచి పంపించారని ప్రచారం చేస్తోంది. పైగా బీఆర్ఎస్ అగ్రనేత కేసీఆర్ పదేళ్ల పాలననే ఆమె తూర్పార పడుతోంది. కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ది కాలేదని చెబుతోంది. ఇలాంటి నాయకులు వున్న ఈ తరుణంలో ఆణిముత్యం లాంటి నాయకుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ అని చెప్పక తప్పదు. పదేళ్ల కాలమే, కాదు పార్టీ ఓడిపోయినా బీఆర్ఎస్‌ను కాదనుకోలేదు. ఆయన పార్టీ మారితే పదవులు అందుకునే అవకాశం వుంది. కాని ఆ పని చేయలేదు. నైతిక రాజకీయాలకు తిలోదకాలు ఇవ్వలేదు. తన వ్యక్తిత్వాన్ని కోల్పోలేదు. ఇలాంటి అతి కొద్ది మంది నాయకులు ఇంకా వుండడం వల్లనే ప్రజలు రాజకీయాలను నమ్ముతున్నారు. నాయకులను నమ్మి గెలిపిస్తున్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ లాంటి నాయకులే ప్రజాస్వామ్యాన్ని బతికిస్తున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం





గురువారం 26-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 282 రూ॥ 6.00



21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి®

# 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"21 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444




వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



గురువారం 26-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 282 రూ॥ 6.00


# సొంత భవనాల్లో రెవెన్యూ కార్యాలయాలు

## తహసీల్, ఆర్డీవో కార్యాలయల నిర్మాణం





అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి అద్దె భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు

- తహసీల్దార్ , ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత నిర్మాణం
- అద్దె భవనాలకు గుడ్‌బై.. ఆధునిక కార్యాలయాలకు గ్రీన్‌సిగ్నల్
- మొదటి దశలో 65 కార్యాలయాల నిర్మాణం ప్రారంభం
- రెండో విడతలో 170 పాత భవనాల పునర్నిర్మాణం
- ప్రజలకు వేగవంతమైన సేవలే లక్ష్యం: మంత్రి
- ఒకే నమూనాలో రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ భవనాలు
- తక్కువ ఖర్చుతో మెరుగైన సేవలు అందిస్తాం

అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు.

---

ఇజ్రాయిల్ పర్యటనకు

## బయలుదేరిన ప్రధాని

రెండ్రోజుల పాటు పర్యటించనున్న మోడీ



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన

04 లో

---

మోడీకి ఇజ్రాయిల్

## గుజరాత్ లాంటిదే

సిపిఐ ఎంపి సంతోష్ కుమార్ విమర్శలు

04 లో

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ప్రధాని నరేంద్ర మోడీకి ఇజ్రాయిల్ రెండో

---

యూత్ కాంగ్రెస్ నేతల

## అరెస్ట్ సిగ్గుచేటు

కేంద్రం చర్యను తప్పుపట్టిన ప్రియాంక



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ యువ

12 లో

---

తెలంగాణా మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డికి

## మరో రెండేళ్ల పొడిగింపు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



హైదరాబాద్, నేటిధాత్రి: తెలంగాణా మీడియా అకాడమీ చైర్మన్‌గా కొనసాగుతున్న శ్రీనివాస్ రెడ్డికి మరో రెండేళ్ల పాటు పదవీ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. మీడియా రంగ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమం, శిక్షణా కార్యక్రమాల విస్తరణలో శ్రీనివాస్ రెడ్డి చేపట్టిన చర్యలను పరిశీలించిన ప్రభుత్వం ఆయన సేవలను కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం. గత కాలంలో అకాడమీ ఆధ్వర్యంలో పలు శిక్షణ శిబిరాలు, వర్క్‌షాప్‌లు, జర్నలిస్టులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడిన విషయం తెలిసిందే.పదవీ కాలం పొడిగింపుతో అకాడమీ కార్యకలాపాలకు మరింత వేగం చేకూరుతుందని, జర్నలిస్టుల నైపుణ్యాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో స్థిరత్వం కొనసాగుతుందని మీడియా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వులతో శ్రీనివాస్ రెడ్డి వెంటనే తన బాధ్యతలను కొనసాగించనున్నారు.

---

# హంతకుడు ఏపార్టీ వాడైనా ఖచ్చితంగా శిక్షించాల్సిందే



- కుమ్మెర జాతరలో దాడి సంచలనం... పసిపాప మృతి
- బాధిత కుటుంబం కోసం కేటీఆర్ దీక్ష
- న్యాయం చేయని పోలీసులపై ఘాటు విమర్శలు
- కాలితో తన్నడంతో పాప చనిపోయిందన్న ఆరోపణ

## బాధిత కుటుంబం కోసం కేటీఆర్ దీక్ష



- గ్రామం విడిచి పారిపోయిన బాధిత కుటుంబం
- బీఆరెస్ నుంచి రూ.1 లక్ష ఆర్థిక సాయం
- రెండు నెలల పసిపాపను హత్య చేసిన ఎనిమిది మంది హంతకులను హత్యానేరం కింద అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలి
- పసిపాప మృతి ఘటనపై ప్రభుత్వంపై బీఆరెస్ ఆగ్రహం

నాగర్‌కర్నూల్, నేటిధాత్రి:
కుమ్మెర మల్లన్న జాతరలో చోటుచేసుకున్న దాడి ఘటనలో రెండు నెలల పసిపాప మృతి చెందిన నేపథ్యంలో బాధిత కుటుంబానికి మద్దతుగా బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దీక్షలో కూర్చున్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపింది.
జాతర సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కుల వివక్షతో చాకలి చంద్రకళ కుటుంబంపై దాడి చేయగా పసిపాప తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ

04 లో

---



రాష్ట్రంలో అదుపుతప్పిన

## శాంతిభద్రతలు

- బాన్సువాడలో శృతిమించిన ఎంఐఎం ఆగడాలు
- కామారెడ్డి, నిజామాబాద్ ఘటనలపై డీజీపీకి బీజేపీ ఫిర్యాదు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో శాంతిభద్రతలు

04 లో

---

సీఎం రేవంత్‌తో అడోబ్

## సీఇవో శంతన్ భేటీ



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు సభ్యుడిగానూ శంతను కొనసాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ ట్రెండ్స్, కొత్త అవకాశాలతో రేవంత్‌తో చర్చించారు. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఏఐని సమర్థంగా వినియోగించుకునే విషయంపై శంతను నారాయణ్‌తో రేవంత్ చర్చించారు.

---

## కుమ్మెర బాధితులకు అండగా నిలవాలి



- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పోలీసులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశాలు

నాగర్‌కర్నూల్, నేటిధాత్రి:
జిల్లాలో జరిగిన కుమ్మెర ఘటనలో బాధితులకు పూర్తి రక్షణ కల్పించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన

04 లో

---

గతం కన్నా ధృడంగా అమెరికా

## ఆర్థిక వృద్ధి


- దేశాన్ని మరింత ధృడంగా నిర్మించడమే లక్ష్యం
- సాదాసీదా స్థాయి నుంచి సుదృఢ అమెరికాను నిర్మించా
- పౌరుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం
- ఇరాన్ అణు కార్యాక్రమాలతో అప్రమత్తంగా ఉన్నాం
- తన పాలనా ప్రయాణం యుగాలకు మలుపు
- స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ సుదీరఘ ప్రసంగం

12 లో

వాషింగ్టన్, నేటిధాత్రి:
అమెరికా గతంలో కన్నా ధృఢంగా, మెరుగ్గా, సుసంపన్నంగా మారిందని ఆ దేశాధ్యక్షుడు

---

- ప్రపంచాన్ని కుదిపేస్తున్న రష్యా--ఉక్రెయిన్ పోరు
- యుద్ధం ఐదో ఏడాదిలోకి... శాంతి ఇంకా దూరంలోనే
- గెలుపెవరికీ కాదు... నష్టాలు మాత్రం ప్రపంచానికే
- నాటో -- రష్యా పోటీలో బలవుతున్న ప్రజల జీవితం
- అణచివేయని అగ్నికుండం: ఉక్రెయిన్ సంక్షోభం కొనసాగుతూనే
- సరిహద్దుల యుద్ధం... ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దెబ్బ
- ఆంక్షలు, దాడులు, రాజకీయాలు... ముగింపు ఎప్పుడో?
- పోరు కొనసాగుతోంది... పరిష్కారం కనిపించట్లేదు



# శాంతి మాటల్లోనే..గోల గన్స్‌లోనే



- నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఘర్షణ... ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై భారీ ప్రభావం
- లక్షల ప్రాణనష్టం, కోట్లాది వలసలు... శాంతి చర్చలు మాత్రం నిలిచిపోయినవే
- ఆంక్షలు, ఆయుధ సహాయం మధ్య మరింత ముదురుతున్న సంక్షోభం
- రష్యా పట్టుదల -- ఉక్రెయిన్ ప్రతిఘటన... మధ్యలో ప్రజల బాధలు

## నాలుగేళ్లయినా ముగియని ఉక్రెయిన్ యుద్ధం

నేటిధాత్రి, డెస్క్ :
ప్రపంచంలో ఏ యుద్ధాన్ని పరిశీలించినా చివరకు నష్టపోయేది సాధారణ ప్రజలేనన్న నిజం మళ్లీ స్పష్టమవుతోంది. ఆర్థిక వ్యవస్థలు దెబ్బతింటాయి, దేశాలు అప్పుల్లో కూరుకుపోతాయి, కానీ రాజకీయ–సైనిక శక్తి పోటీలు మాత్రం ఆగవు. ఈ వాస్తవాన్ని నాలుగేళ్లుగా కొనసాగుతున్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మరింతగా రుజువు చేస్తోంది.ఫిబ్రవరి 24తో యుద్ధం ఐదో సంవత్సరంలోకి అడుగుపెట్టినా

12 లో

---

స్పీకర్ కోర్టులో మరో

## ఇద్దరి భవితవ్యం

- కడియం, దానంలపై తుది విచారణ
- 27,28 తేదీల్లో విచారణకు సిద్ధం



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది.

04 లో

---

## ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్ల కదలికల కలకలం

బిష్ణోయ్ లీగల్ టీమ్‌పై కాల్పులు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశ రాజధానిలో మరోసారి గ్యాంగ్‌స్టర్ల కదలికలు కలకలం రేపాయి. తీహార్ జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ లీగల్ టీమ్‌ను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటన ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో చోటుచేసుకుంది. లారెన్స్ బిష్ణోయ్ తరపున కోర్టు కేసులను వాదించే న్యాయవాదుల బృందం

04 లో

# ఇజ్రాయిల్ పర్యటనకు బయలుదేరిన ప్రధాని

## రెండ్రోజుల పాటు పర్యటించనున్న మోడీ



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఉదయం ఇజ్రాయెల్‌కు బయల్దేరి వెళ్లారు. ఎయిర్‌పోర్ట్‌లో మోదీకి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఆయన సతీమణి సారా స్వాగతం పలుకనున్నారు. ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికేందుకు యావత్ ఇజ్రాయెల్ సన్నద్ధమైంది. ప్రధాని మోదీ రాకను ప్రకటిస్తూ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు.. మోదీని తన స్నేహితుడిగా అభివర్ణించారు. ఈ రెండు రోజుల్లో ప్రధాని మోదీ అనేక ముఖ్యమైన రక్షణ, వ్యూహాత్మక అంశాలపై చర్చిస్తారు. తన పర్యటనలో మొదటి రోజు(బుధవారం) మోదీ.. నెతన్యాహుతో ప్రైవేట్ విందులో పాల్గొంటారు. అనంతరం ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇరుదేశాల స్పెషల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌నకు మోదీ పర్యటన ముందడుగుగా నిలుస్తుందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

# మోడీకి ఇజ్రాయిల్ గుజరాత్ లాంటిదే

## సిపిఐ ఎంపి సంతోష్ కుమార్ విమర్శలు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశ రాజధానిలో మరోసారి గ్యాంగ్‌స్టర్ల కదలికలు కలకలం రేపాయి. తీహార్ జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ లీగల్ టీమ్‌ను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటన ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో చోటుచేసుకుంది. లారెన్స్ బిష్ణోయ్ తరపున కోర్టు కేసులను వాదించే న్యాయవాదుల బృందం వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. బైక్‌పై వచ్చిన దుండగులు ఒక్కసారిగా లీగల్ టీమ్ వాహనంపై కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ప్రాణాపాయం జరగలేదు. సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది గ్యాంగ్ వార్‌లో భాగమా లేక లాయర్లను భయపెట్టడానికి చేసిన ప్రయత్నమా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. కాగా, లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఇప్పటికే అనేక హై-ప్రొఫైల్ హత్యలు, బెదిరింపుల కేసుల్లో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతని లీగల్ టీమ్‌పై దాడి జరగడం సంచలనంగా మారింది.

# ఆడపిల్ల పుట్టిందటే మహాలక్ష్మి వచ్చినట్లే



- ఆడపిల్లలను చదివిస్తే ఎవరికి తీసుపోరు....
- ప్రస్తుతం ఆడపిల్లలే అన్ని రంగాలలో దూసుకెళ్తున్నారు.
- మనందరం కడపిల్లలను కాపాడుకోవాలి.
- కొండంత అండగా కల్యాణ లక్ష్మి పథకం.
- పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం.
- కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షా 116 రూపాయల ఆర్థిక సహాయం.

రఘునాథపల్లి , నేటిధాత్రి:
మగ పిల్లలకంటే ఎక్కువగా ఆడపిల్లలే అన్ని రంగాలలో దూసుకువెళ్తున్నారని అందుకు మనం చేయాల్సింది ఆడపిల్లలను బాగా చదివించడనే అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.
రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథపల్లి మండలానికి సంబందించిన 41మంది కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ లబ్ధిదారులకు 41లక్షల 04వేల 756రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు.
అంతకు ముందు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ పడావో- భేటీ బచావో కార్యక్రమంలో భాగంగా రెండవసారి ఆడ పిల్లలు పుట్టిన తల్లులు బాధపడకుండా ప్రభుత్వం భరోసా కల్పించేందుకు ఆడపిల్లలకు ఉపయోగపడే వస్తువుల కిట్ పంపిణి చేస్తుందని తెలిపారు. ఈ రోజు ఆ కిట్ ల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కిట్ లో డైపర్లు, పౌడర్, సోప్ వంటి మంచి హైజినిక్ వస్తువులతో కూడిన కిట్ అందిస్తున్నట్లు తెలిపారు. ఆడపిల్లలను బాగా చదివిస్తే ఎవరికీ తీసిపోరని అన్నారు. రెండవసారి ఆడపిల్లలు పుట్టారని తల్లులు బాధపడవద్దని అన్నారు. భగవంతుని ఆశీస్సులుతోనే ఆడపిల్లలైన, మగ పిల్లలైన పుడతారని దానికి తల్లిని నిందించాల్సిన అవసరం లేదని అన్నారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఆడపిల్లలే రానిస్తున్నారని తెలిపారు. ఆడపిల్ల పుడితే ఇంటికి మహాలక్ష్మి వచ్చినట్లే నని కావున మనందరం కలిసి ఆడ పిల్లలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు.
పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి పథకం కొంత ఆర్థిక వెసులుబాటును కల్పిస్తున్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఇంట్లో ఆడపిల్ల పెళ్లి చేయాలి అంటే తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కానీ ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఒక లక్ష 116 రూపాయలు ఎంతో భరోసా ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో రైతు సంక్షేమపైన, మహిళా సంక్షేమం పైన ప్రత్యేకించి పేద వర్గాల సంక్షేమం పైన దృష్టి పెట్టి కొత్తగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ షాపుల ద్వారా పేద వర్గాలకు సన్నబియ్యాన్ని పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, తహసీల్దార్, ఎంపిడివో, వివిధ గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం


- కడియం, దానంలపై తుది విచారణ
- 27,28 తేదీల్లో విచారణకు సిద్ధం



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చారు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చబోతున్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ జరిపేందుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణకు తమ వాదనలను వినిపించడంతోపాటు సాక్ష్యాధారాలను సమర్పించాల్సి ఉంటుందని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. స్పీకర్ నేతృత్వంలోని ట్రిబ్యునల్ ఎదుట పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అడిగే ప్రశ్నలకు దానం, కడియం సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. బీఆర్‌ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నిరూపించుకోవడానికి అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుంది. గత నెల 18న ఈ కేసులో పిటిషనర్ పాడి కౌశిక్‌రెడ్డిని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు ప్రశ్నించారు. 19న కడియం తరఫు లాయర్లు వివేకానందగౌడ్‌ను ప్రశ్నించారు. స్పీకర్ జారీచేసిన విచారణ షెడ్యూల్ ప్రకారం బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 27వ తేదీన ఉదయం 11:00 గంటలకు విచారణ ఉంటుంది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యాహ్నం 12:00 గంటలకు విచారణ చేపడుతారు. 28వ తేదీన ఉదయం 11:00 గంటలకు బీఆర్‌ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఉంటుంది. ప్రతివాది స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తరఫున సాక్ష్యాధారాలను సేకరిస్తారు.

# ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్ల కదలికల కలకలం

## బిష్ణోయ్ లీగల్ టీమ్‌పై కాల్పులు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశ రాజధానిలో మరోసారి గ్యాంగ్‌స్టర్ల కదలికలు కలకలం రేపాయి. తీహార్ జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ లీగల్ టీమ్‌ను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటన ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో చోటుచేసుకుంది. లారెన్స్ బిష్ణోయ్ తరపున కోర్టు కేసులను వాదించే న్యాయవాదుల బృందం వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. బైక్‌పై వచ్చిన దుండగులు ఒక్కసారిగా లీగల్ టీమ్ వాహనంపై కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ప్రాణాపాయం జరగలేదు. సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది గ్యాంగ్ వార్‌లో భాగమా లేక లాయర్లను భయపెట్టడానికి చేసిన ప్రయత్నమా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. కాగా, లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఇప్పటికే అనేక హై-ప్రొఫైల్ హత్యలు, బెదిరింపుల కేసుల్లో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతని లీగల్ టీమ్‌పై దాడి జరగడం సంచలనంగా మారింది.

# కుమ్మెర బాధితులకు అండగా నిలవాలి



- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పోలీసులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశాలు

నాగర్‌కర్నూల్, నేటిధాత్రి:
జిల్లాలో జరిగిన కుమ్మెర ఘటనలో బాధితులకు పూర్తి రక్షణ కల్పించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు.
బుధవారం కలెక్టరేట్‌లో కమిషన్ సభ్యుడు శంకర్‌తో కలిసి కుమ్మెర బాధితులను పరామర్శించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తదితర పోలీస్ అధికారులతో కలిసి ఘటన పూర్వాపరాలు, కేసు నమోదు ప్రక్రియ, బాధ్యులపై తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న వైద్య సహాయం వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారి తల్లిదండ్రులు గణేష్, మౌనిక కుటుంబ సభ్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.
బాధితులకు అన్ని విధాలుగా కమిషన్ అండగా ఉంటుందని, నిందితులకు కఠిన శిక్షలు అమలు అయ్యే వరకు బాధ్యతగా నిలుస్తామని హామీ ఇచ్చారు. దర్యాప్తును వేగవంతం చేసి పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి సూచించారు.
1989 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సమాజంలో సమానత్వం, భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఎస్సీ, ఎస్టీల హక్కుల రక్షణలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహతో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి త్వరితగతిన తీర్పు వచ్చేలా కమిషన్ కృషి చేస్తుందని వెల్లడించారు.
బాధితులకు తక్షణ ఖర్చుల కోసం గణేష్, మౌనికకు రూ.1 లక్ష చెక్కు అందజేశారు. వచ్చే మూడు నెలల పాటు నిత్యావసర సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నిందితులపై హత్య కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్పీకి సూచించారు.
భయాందోళనల నేపథ్యంలో బాధితులకు నాగర్‌కర్నూల్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఏర్పాటు చేసి, గణేష్‌కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు



ములుగు, నేటిధాత్రి:
ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ వద్ద గోర్ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను సేవాలాల్ మహారాజ్ ఆలయానికి కేటాయించిన స్థలంలో బాల బ్రహ్మచారి కిషన్ మహారాజ్ చేతుల మీదుగా ఘనంగా భోగ్ భండారో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) హాజరై, సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గంలో నడుచుకుంటూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తమ హయాంలో ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించడం సంతోషకరమని తెలిపారు. త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, వచ్చే 288వ జయంతి నాటికి ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ టి.ఎస్. దివాకర్, గ్రంథాలయ చైర్మన్ రవిచందర్, కన్వీనర్ పోరిక రాహుల్ నాయక్, గోవింద్ నాయక్, ఈడి ధర్మ నాయక్, డీడీ దబ్బకట్ల జనార్ధన్, బంజారా కౌన్సిలర్లు ఆలోత్ పద్మ దేవ్ సింగ్, పోరిక రాజు నాయక్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, సాదు సంతులు రమేష్ గిరి మహారాజ్, విఠల్ మహారాజ్, గోర్ సిక్వాడి హసాబి హట్యా నాయక్, కిషన్ నాయక్, బాలు నాయక్, గోర్ సేన ములుగు జిల్లా అధ్యక్షులు పోరిక రాజ్ కుమార్ నాయక్, బంజారా సంఘం నాయకులు పోరిక మోహన్ లాల్, సునీల్, సర్వణ్, రాజు, వినాయక్, కిషన్, దేవీలాల్, సమ్మయ్య, జవహర్ లాల్, జయరాం తదితరులు, వివిధ మండలాలు మరియు గ్రామాల సర్పంచ్ లు, బంజారా సంఘ నాయకులు, సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాఠశాల అంటేనే కళలకు నిలయం

## గీతాంజలి హై స్కూల్ లో అట్టహాసంగా వార్షికోత్సవ వేడుకలు




నర్సంపేట,నేటిధాత్రి:
పాఠశాల అంటే అన్ని కళలకు నిలయమని అన్ని విషయాలు ఇక్కడే నేర్చుకొని భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంప నాగేశ్వర్ విద్యార్థులకు తెలిపారు. నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మోటివేషనల్ స్పీకర్ గంప నాగేశ్వర్ పాల్గొనగా,గౌరవ అతిధులుగా నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీ రామానంద్,వైస్ చైర్మన్ గంధం నరేందర్,సమ్మిరెడ్డి,గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు, నాలుగవ వార్డు కౌన్సిలర్ బీరం భరత రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గంప నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఒక్కో మెట్టు ఎక్కుతూ గీతాంజలి విద్యాసంస్థను అనేక శాఖలుగా విస్తరించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న సుబ్బారావు ఇలాగే విద్యారంగంలో ముందుకు పయనించాలని నడిపించాలని సూచించారు. విద్యార్థులు కూడా అంతేకృషి కనబరిచి రాణించాలని తెలియజేశారు. పాఠశాల అంటే అన్ని కళలకు నిలయమని ఎన్ని విషయాలు ఇక్కడే నేర్చుకొని మీ మార్గాన్ని సుగమం చేసుకోవాలని, చదువుతోపాటు






సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ముఖ్యమని అన్నారు. అనంతరం గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ నిరంతరం ఏదో ఒక పని నేర్చుకోవాలన్న తపన తనను ఉన్నత స్థాయిలో నిలబెట్టిందని ప్రతి ఒక్కరూ సమయాన్ని సద్వినియోగం చేస్తే విజయాలు లభిస్తాయని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించిన అతిధులు వారి ప్రతిభను చూసి ఆశ్చర్య చకితులయ్యారు. మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ ఈనాటి అంతరించిపోతున్న కలలు పండుగలను కళ్ళకు కట్టినట్లు విద్యార్థులు చూపారని మరియు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన నమూనాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్ రాజేష్,అధ్యాపక బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



- కుమ్మెర జాతరలో దాడి సంచలనం... పసిపాప మృతి
- బాధిత కుటుంబం కోసం కేటీఆర్ దీక్ష
- న్యాయం చేయని పోలీసులపై ఘాటు విమర్శలు
- కాలితో తన్నడంతో పాప చనిపోయిందన్న ఆరోపణ
- గ్రామం విడిచి పారిపోయిన బాధిత కుటుంబం
- బీఆరెస్ నుంచి రూ.1 లక్ష ఆర్థిక సాయం

# హంతకుడు ఏపార్టీ వాడైనా ఖచ్చితంగా శిక్షించాల్సిందే

## బాధిత కుటుంబం కోసం కేటీఆర్ దీక్ష



నాగర్‌కర్నూల్, నేటిధాత్రి:
కుమ్మెర మల్లన్న జాతరలో చోటుచేసుకున్న దాడి ఘటనలో రెండు నెలల పసిపాప మృతి చెందిన నేపథ్యంలో బాధిత కుటుంబానికి మద్దతుగా బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దీక్షలో కూర్చున్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపింది. జాతర సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కుల వివక్షతో చాకలి చంద్రకళ కుటుంబంపై దాడి చేయగా పసిపాప తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులే బాధితులపైనే కేసులు నమోదు చేయడంతో కుటుంబం భయంతో గ్రామాన్ని విడిచి నాగర్‌కర్నూల్‌లో తలదాచుకుంటోందని ఆవేదన వ్యక్తమవుతోంది.
బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, అలా వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న తదితరులు పెద్దఎత్తున చేరుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్ష నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

### "న్యాయం చేయాల్సిన పోలీసులే వేధింపులు" : కేటీఆర్

ఈ సందర్భంగా కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "బిడ్డకు పాలు ఇవ్వాల్సిన తల్లి ఖననం చేసి న్యాయం కోసం రోడ్డెక్కింది... నాగర్‌కర్నూల్ పోలీస్ యంత్రాంగానికి సిగ్గుందా?" అని ప్రశ్నించారు. జాతరలో దాడి జరిగిన తర్వాత బాధితులు ఫిర్యాదు చేయగా పోలీసులు కంప్లైంట్ తీసుకోలేదని, అధికార పార్టీ నాయకులకు ఫోన్ చేసి కౌంటర్ కంప్లైంట్ చేయమని చెప్పారని ఆరోపించారు. ప్రజలే పోలీసులకు జీతాలు ఇస్తారని, అధికార పార్టీని కాపాడటానికి పనిచేయకూడదని హెచ్చరించారు.

### "పసిపాపను కాలితో తన్నడంతో మృతి"

పసిగుడ్డును కూడా చూడకుండా దుర్మార్గంగా కాలితో తన్నడంతో పాప మృతి చెందిందని కేటీఆర్ ఆరోపించారు. నిందితులపై కేసులు పెట్టకుండా పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని మండిపడ్డారు. బాధితులు ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లినప్పుడు సుమోటో కేసు నమోదు చేయాల్సింది పోయి వారిపైనే కేసులు పెట్టారని విమర్శించారు.



### "బిడ్డకు పాలు ఇవ్వాల్సిన తల్లి న్యాయం కోసం రోడ్డెక్కింది" : కేటీఆర్

జాతరలో దాడి జరిగిన తర్వాత ఫిర్యాదు చేసినా పోలీసులు కంప్లైంట్ తీసుకోలేదని కేటీఆర్ ఆరోపించారు. అధికార పార్టీ నాయకులకు ఫోన్ చేసి కౌంటర్ కేసులు పెట్టించారని మండిపడ్డారు. ప్రజలే పోలీసులకు జీతాలు ఇస్తారని, బాధితులకు న్యాయం చేయాలని హెచ్చరించారు.

### పార్టీ తరపున ఆర్థిక సాయం

బాధిత కుటుంబానికి బీఆరెస్ తరపున రూ.1 లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఈ ఘటనపై అసెంబ్లీలో కూడా గళం వినిపిస్తామని కేటీఆర్ తెలిపారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,నేటి ధాత్రి:** జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల,వేంపల్లి ప్రాంతంలోని ఎస్.ఆర్.ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షల పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 25వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది,ఒకేషనల్ 888 మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది,ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు



హాజరుకానున్నారని తెలిపారు.పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు.పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని,పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని,పరీక్ష సమయంలో 163 బి. ఎన్. ఎస్. ఎస్.సెక్షన్ అమలు చేయాలని,పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని,విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని,ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని,ప్రశ్నా,జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య,హాజీపూర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ కఠిన హెచ్చరిక





**నాగర్ కర్నూల్, నేటిధాత్రి:** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో కుమ్మెర ఘటన బాధితులను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యపరామర్శించారు.కమిషన్ సభ్యులు, జిల్లా శంకర్‌తో కలిసి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.కలెక్టరేట్ స్టేట్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో ఘటనపై సమీక్ష.కేసు నమోదు, దర్యాప్తు పురోగతి, బాధితులకు అందుతున్న వైద్య సహాయం వివరాలు అడిగితెలుసుకున్నారు.చిన్నారి తల్లిదండ్రులు గణేష్, మౌనికకుటుంబసభ్యులతో ఘటన పూర్వాపరాలు చర్చించారు.నిందితులకు కఠిన శిక్షలు అమలు అయ్యే వరకు కమిషన్ బాధితుల పక్షాన నిలుస్తుందని హామీ.దర్యాప్తును వేగవంతం చేసి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఆదేశం.Scheduled Castes and Scheduled Tribes (Prevention of Atrocities) Act, 1989లి చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టం. సమాజంలో సమానత్వం, భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు.కుమ్మెర ఘటనపై ముఖ్యమంత్రి లిరేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి లిలిదామోదర్ రాజనర్సింహలితో మాట్లాడినట్లు వెల్లడించారు. కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించేలా చర్యలు తీసుకుంటామని హామీ. బాధితులకు తక్షణ ఖర్చుల కోసం గణేష్, మౌనికలకు రూ.1 లక్ష చెక్కు అందజేత.వచ్చే మూడు నెలల పాటు నిత్యవసర సరుకులు అందేలా అధికారులకు ఆదేశాలు.నిందితులపై హత్య కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సూచన.బాధితుల భద్రత దృష్ట్యా నాగర్ కర్నూల్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కల్పించాలని కలెక్టర్‌కు ఆదేశం.గణేష్‌కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచన.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఎస్సీ, ఎస్టీ బాధితులకు పూర్తి రక్షణ, తక్షణ న్యాయం అందించాలని ఆదేశాలు. ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి ఆలస్యం లేకుండా కేసులు నమోదు చేయాలని స్పష్టం.బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం పోలీసుల బాధ్యత అని గుర్తుచేశారు.సమావేశంలో రెవిన్యూ, పోలీస్ అధికారులు, వివిధ సంఘాల కుల నాయకులు పాల్గొన్నారు.

# గుల్మోహార్ పార్క్‌లో ఘనంగా పతంజలి ఉచిత యోగా 8వ వార్షికోత్సవం



**శేరిలిగంపల్లి,నేటిధాత్రి:** గుల్మోహార్ పార్క్ కాలనీలోని పార్కులో గత 8 ఏళ్లుగా కొనసాగుతున్న పతంజలి ఉచిత యోగా తరగతుల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సుమారు 100 మంది యోగా అభ్యాసకులు, రాష్ట్ర మరియు వెస్ట్ జోన్ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు పాల్గొని హోమం, మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వివరాలను యోగా గురువులు నూనె సురేందర్ మరియు వెంకటేష్ తెలియజేశారు.యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యంఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర భారత్ స్వాభిమాన్ సమితి సంఘటనా కార్యదర్శి నందనం కృపాకర్ మాట్లాడుతూ.. నిత్యం యోగా చేయడం వల్ల శరీరంలోని అంతర్గత మరియు బాహ్య అవయవాలు దృఢంగా మారుతాయని పేర్కొన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా ఆయుష్షు పెరుగుతుందని ఆయన వివరించారు. రాబోయే 9వ వార్షికోత్సవం నాటికి వివిధ వార్డులలో కనీసం 50 యోగా తరగతులను ప్రారంభించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పతంజలి అధ్యక్షులు శ్రీధర్, బి ఎస్ టి ఉపాధ్యక్షులు శివకుమార్, రాజేంద్ర చారి, భరత్, యోగా గురువు స్నేహ మరియు సీనియర్ అభ్యాసకులు రాజేంద్ర ప్రసాద్, సాయినాథ్, ప్రేమ్ చంద్, అన్నపూర్ణ, లక్ష్మి, గాయత్రి, విజయ, రమ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వార్డ్ సభ్యుల శిక్షణా కార్యక్రమం



**జైపూర్,నేటి ధాత్రి:** జైపూర్ మండలంలోని రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని మండల అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఓటి ల ద్వారా గ్రామ పంచాయతీ పరిపాలన,స్థానిక సంస్థల బాధ్యతలు,అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం,ఆర్థిక నిర్వహణ, పారదర్శకత,గ్రామ సభల నిర్వహణ,శానిటేషన్,మిషన్ భగీరద,ప్రభుత్వ పథకాల అమలు వంటి వివిధ అంశాలపై వార్డ్ సభ్యులకు సమగ్ర శిక్షణ అందించబడుతోంది. ప్రాయోగిక ఉదాహరణలు,చర్చల ద్వారా వార్డ్ సభ్యుల పరిపాలనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక మార్గనిర్దేశనం చేస్తున్నారు.మొదటి విడతగా ఫిబ్రవరి 23 నుండి 27 వరకు 10 గ్రామ పంచాయతీల వార్డ్ సభ్యులకు శిక్షణ అందించబడుతుంది.రెండవ విడతగా మార్చి 04 నుండి 08 వరకు మరో 10 గ్రామ పంచాయతీల వార్డ్ సభ్యులకు శిక్షణ నిర్వహించబడుతుంది.ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఎవరూ గైర్హాజరు కాకుండా తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, ఎంపీవో శ్రీపతి బాపురావు, టిఓటి లు పి.సురేశ్, రవేష్,దేవేందర్,ఎం.సురేశ్, పంచాయతీ కార్యదర్శులు, మండలంలోని వివిధ గ్రామాల వార్డ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ. కోటి ప్రభుత్వ భూమిని ఆక్రమణ నుండి కాపాడండి..

## టిడిపి మహిళా అధ్యక్షురాలు యుద్దల గుణసుందరి...



**రామచంద్రాపురం,నేటిధాత్రి:** మండలంలోని అనుపల్లె పంచాయతీ ఉప్పలివంక గ్రామంలో రూ. కోటి రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమణ నుండి తొలగించి ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని మండల రెవెన్యూ తహశీల్దార్ యు మధుసూదన్ రావుకి గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఉప్పలివంక గ్రామానికి చెందిన యద్దుల వెంకట్ రెడ్డి వగైరాలు సర్వేనెంబర్ 18/1 విస్తీర్ణం 5. 17 సెంట్లు భూమిని ఆక్రమించుకున్నారని, ఆ భూమిలో పూర్వం స్మశానానికి ఉపయోగించేవారుమని ఫిర్యాదులో పేర్కొంది. అలాగే ఉప్పలివంక గ్రామంలో గుట్ట పరంబోకు స్థలాలను బండి బాలచంద్రారెడ్డి, కే మంగారెడ్డి, యద్దుల బాలమణి ( బాలచంద్రారెడ్డి ) ఎద్దుల జేజి రెడ్డి, ఇరగమారెడ్డి, జయంత్ రెడ్డిలు సుమారు 20 ఎకరాలకు పైగా వైసీపీ ప్రభుత్వంలో జెసిబి లతో చదును చేసే ఆక్రమించుకున్నారని ఫిర్యాదు చేశారు. అలాగే సర్వేనెంబర్ 471 కి సంబంధించి నకిలీ డీకేటి పట్టాలు, నకిలీ పాసు బుక్కు తయారుచేసి ఎద్దుల నారాయణరెడ్డి ( జ్యోతిష్యులు) సుమారు 8 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గుట్ట పరంబోకు స్థలాలను కబ్జాదారులు ఆక్రమించుకోవడంతో గ్రామంలో పశువులు మేపుకునేందుకు కూడా ఇబ్బందిగా ఉందని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పశువుల దాహార్తి తీర్చేందుకు నిర్మించిన తాగునీటి తొట్టిన కూడా జయంత్ రెడ్డి,ఇరగం రెడ్డి, జేజిరెడ్లు ధ్వంసం చేసి స్థలాన్ని ఆక్రమించుకున్నారన్నారు. గ్రామానికి ఎగువ భాగంలో ఉన్న నారవ వద్ద ధర్మ బావి ని బండి బాలచంద్రారెడ్డి ఆక్రమించుకుని, కాలువ పరంబోకు స్థలంలోని వ్యవసాయ బోరు వేసి ఉపయోగించుకుంటున్నారన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్రంగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఆక్రమణల నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరారు. కబ్జాదారులు ఆక్రమించిన ప్రభుత్వ స్థలాలలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని పేదలు కోరారు. దీనిపై తహశీల్దార్ స్పందిస్తూ ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణ చేసి ఆక్రమణ తొలగిస్తాం.అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, స్మశానవాటిక, ప్రజా ప్రయోజనాలకు ఉపయోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, ఇరగంరెడ్డి, చిన్నబ్బరెడ్డి, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# రాంప్ ద్వారా మహిళలకు నిర్మాణాత్మక వ్యాపార త్వరణ మద్దతు

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య





**మంచిర్యాల,నేటిధాత్రి:** రాంప్ మహిళా త్వరణ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు,ఎం.ఎస్.ఎం.ఈ లకు నిర్మాణాత్మక వ్యాపార త్వరణం మద్దతును అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య లతో కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలు,మహిళ వ్యవస్థాపకులకు ఐ టి ఈ – సి విభాగం,వీ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు,భారత ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ మద్దతుతో రాంప్ ద్వారా మహిళల నేతృత్వంలోని సంస్థలు,ఎంఎస్ఎంఈ నిర్మాణాత్మక వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. 2 సంవత్సరాల ఈ కార్యక్రమం ఎంపిక చేసిన మహిళా వ్యవస్థాపకులకు వ్యాపార వృద్ధిని వేగవంతం చేసేందుకు,వారి ఆదాయాన్ని పెంపొందించుకునేందుకు అవకాశం అందిస్తుందని తెలిపారు.వస్త్రాలు,ఆహార ప్రాసెసింగ్,తయారీ,హస్త కళలు,ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలోని సంస్థలు,వ్యాపార నైపుణ్యాభివృద్ధి,ఉత్పత్తి అభివృద్ధి, వైవిధ్యీకరణ, బ్రాండింగ్,మార్కెట్ ఆక్సెస్, క్రెడిట్ లింకేజ్ లకు నిపుణుల మార్గదర్శకత్వంలో మద్దతు అందించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమం అనంతరం ఆసక్తి గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఎం నాన్ ఫామ్ సారయ్య, వి హబ్ సంచాలకులు జాహిద్ షేక్,అసోసియేట్ డైరెక్టర్ ఉహా, డా.సల్మాన్, అబిద్,శ్రీకర్,ఈ డి సి ప్రశాంత్ పాల్గొన్నారు.

# నాగర్ కర్నూలు పోలీసుల వ్యవహారశైలిపై తీవ్ర విమర్శలు



**నాగర్ కర్నూల్ ,నేటిధాత్రి:** కుటుంబానికి న్యాయం జరిగే,వరకు,పార్టీలకతీతంగా పోరాటం చేస్తామని స్పష్టం, కేటీఆర్నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గట్టు మల్లన్న జాతరలో రెండు నెలల పసికందు మృతి చెందడం బాధాకరం అని వ్యాఖ్య,పసిపాప మృతికి కారణమైన ఎనిమిది మంది నిందితులను హత్య నేరం కింద వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్,నాగర్ కర్నూలు పోలీసుల వ్యవహారశైలిపై తీవ్ర విమర్శలు,న్యాయం కోరుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితులపైనే కేసులు నమోదు చేయడంపై ఆగ్రహం,రేపు జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో పసిపాప మృతిపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరిక పసిపాప ఆత్మకు శాంతి చేకూరాలంటే నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్,బాధిత కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్,కుటుంబానికి న్యాయం జరిగే వరకు పార్టీలకతీతంగా పోరాటం చేస్తామని స్పష్టం,బాధితులకు పక్కా ఇల్లు కట్టించి గృహప్రవేశానికి తానే హాజరవుతానని హామీ,కుటుంబంలో చదువుకున్న వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్,మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి: పోలీసు అధికారులకు స్ట్రాంగ్ వార్నింగ్,వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వంలో పోలీసులను వదిలిపెట్టబోమని స్పష్టం,కార్యక్రమంలో గోరేటి వెంకన్న, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, హర్షవర్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల సంక్షేమం కోసం ప్రభుత్వ ప్రత్యేక దృష్టి.

## అన్ని రంగాలలో బంజారా కులస్తులు అభివృద్ధి చెందాలి...చంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంను అనుసరించాలి....చాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా.... స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు, నేటిధాత్రి:** రాష్ట్రంలోని బంజారా కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అన్ని రంగాలలో బంజారా కులస్తులు అభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ గుడి హరిత హోటల్ పక్కన తెలంగాణ ప్రభుత్వం సద్గురుసంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి కేటాయించిన స్థలంలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి కార్యక్రమం అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, బంజారా కులస్తులు భవన నిర్మాణం ఏర్పాటు చేసుకోవడానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించడం జరిగిందని వివరించారు. రానున్న రోజులలో ప్రభుత్వం వారి సంక్షేమం కోసం వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. సమావేశానికి ముందు సీతక్క బంజారా భాషలో మాట్లాడి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదువు వలననే ఏ జాతి అయినా బాగుపడుతుందని, చదువు, ఆరోగ్యం మీద శ్రద్ధ కనబరచాలని, అభివృద్ధి చెందిన వారు మిగతా వారి ఉన్నతికి పాటుపడాలని, మనం ఏం చేయాలన్న వారి స్ఫూర్తి తీసుకొవాలన్నారు. జిల్లాలో గిరిజన అధికారులు సామాజిక అభివృద్ధి అంశాలలో చొరవ తీసుకోవాలని, సంత్ సేవాలాల్ చూపిన ఆశయాలను అందరి సహకారంతో సాధించాలని, గిరిజన జాతి అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. ముందుగా ములుగు బంజారాల కుల పెద్ద పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ బంజారాలకు మద్దిమడుగు లో 20 ఎకరాల స్థలంలో గుడి నిర్మాణం కోసం కేటాయించినందుకు, ములుగు జిల్లా గట్టమ్మ వద్ద సుమారు 20 గుంటల స్థలం, ఆలయ నిర్మాణం కోసం పూర్తి సహకారాలు అందిస్తానని తెలిపినందుకు ములుగు జిల్లా బంజరాల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి సీతక్కకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పోరిక గోవింద్ నాయక్, పూజారులు రమేష్ గిరి మహారాజ్, కిషన్ మహారాజ్, ఐటిడిఏ అధికారి జనార్ధన్, రాహుల్, బంజారా కులస్తులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటన నింధితుల అరెస్ట్

**నాగర్ కర్నూల్,నేటిధాత్రి:**

నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో జరిగిన ఘటనకు సంబంధించి త్రాజా వివరాలనుపోలీసులువెల్లడించారు

ఘటనలో సంబంధం ఉన్న ముగ్గురు నిందితులను గుర్తించారు.

A-1: ఉంగ్రాల శ్రీనివాస రెడ్డి
A-2: మధు రెడ్డి
A-3: శ్రీకాంత్ రెడ్డి

ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

23-02-2026 నాడు కోర్టులో హాజరుపరచినట్లు తెలిపారు.ఘటనలో మృతి చెందిన చిన్నారి శవ పరీక్షను ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు.పీఎంఈ (గ్రావీజు) నివేదిక ప్రకారం అంతర్గతంగా గాయాలు లేవని ప్రాథమిక నిర్ధారణ వెల్లడైంది.పూర్తి నివేదిక కోసం శరీర అవయవాలను =ఖీూకు పంపించారు.పూర్తి రిపోర్ట్ వచ్చిన తర్వాతే మరణ కారణం స్పష్టంగా తెలియజేయబడుతుందని





పోలీసులు పేర్కొన్నారు.ఈ మేరకు సబ్-డివిజనల్ పోలీస్ అధికారి, నాగర్‌కర్నూల్

# రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతిభద్రతలు

**హైదరాబాద్, నేటిధాత్రి:**

తెలంగాణలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. కామారెడ్డి ఘటనలో కాంగ్రెస్ గూండాగిరి బయటపడిందన్నారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని రామచంద్రరావు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి, నిమాజాబాద్ జిల్లాల్లో జరిగిన ఘటనలపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. అనంతరం రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ.. కొన్నిరోజుల క్రితం బాన్సువాడలో ఎంఐఎం నేతలు ఆందోళనలు సృష్టించారని తెలిపారు. ఈ ఘటనపై నిరసన తెలిపిన హిందూ యువకులను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. దాదాపు 27 మంది హిందూ యువకులను జైలుకు పంపారని తెలిపారు. హిందూ కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ నేతలు దాడి చేసేందుకు యత్నించారని ఆయన అన్నారు. నిజామాబాద్‌లో అడ్వకేట్ కళ్యాణిపై ఎంఐఎం నేతలు దాడి చేశారని ఆరోపించారు. 'నామ్ కే వాస్తే' దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని రామచంద్రరావు తెలిపారు. చాంద్రాయణ గుట్ట, ముత్యాలమ్మ గుడి, సికింద్రాబాద్‌లో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. వీటిని ప్రోత్సహిస్తున్నది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం వద్దే హోం శాఖ ఉందని.. తెలంగాణలో మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని ఆయన విమర్శలు గుప్పించారు. పోలీసులు అరెస్ట్ చేసిన హిందూ యువకులను వెంటనే విడుదల చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రామచంద్రరావు డిమాండ్ చేశారు.

# డేంజర్ స్పాట్

**నిమ్జ్ ఎక్స్ రోడ్డుపై తరచూప్రమాదాలు తండ్రి, కొడుకులకు విరిగినకాళ్లుపట్టించుకోని అధికారులునివారణకు చర్యలు తీసుకోండి: వాహనదారులు**



**జహీరాబాద్,నేటిధాత్రి:** ఝరాసంగం: సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్, ఎల్గోయి, చిలేపల్లి గ్రామ శివారులో నిమ్ పరిశ్రమల కోసం ఉగ్గేలి నుంచి బర్దిపూర్ గ్రామ శివారుకు నూతనంగా నిర్మించిన రహదారి ప్రమాణాలకు నిలయంగా మారింది. మాచ్నూర్ కేంద్రీయ విద్యాలయం క్రాస్ రోడ్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉగ్గేలి. కృష్ణాపూర్ నుంచి వచ్చే వాహనాలు, జహీరాబాద్ నుంచి ఝరాసంగం వైపు వెళ్లే వాహనదారులు ఈ మార్గంలో ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల మాచ్నూర్ గ్రామానికి చెందిన తండ్రి, కొడుకులుప్రమాదానికి గురై ఇద్దరి కాళ్లు విరగడంతో ఆసుపత్రి పాలయ్యారు. బర్దిపూర్, ఝరాసంగం గ్రామాలకు చెందిన పలువురు కూడా ఇదే ప్రాంతంలో ప్రమాదా లకు గురైనట్లు తెలిసింది. కేంద్రీయ



విద్యాలయ సమీపంలో నాలుగు రోడ్లు కలిసే కూడలి వద్ద ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నూతన రోడ్డుపై రేడియం స్టిక్కర్లు వేసినప్పటికీ వాహనదారులు వాటిని పట్టించుకోవడం లేదు.. దీనికి తోడు ఝరాసంగం వైపు, అటు పస్తాపూర్ వైపు వెళ్లే రహదారులపై వాహనాలు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయి. నాలుగు రోడ్ల కూడలి వద్దకురాగానే వేగం అదుపుతప్పడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రెండు వైపులా ట్రాఫిక్ సిగ్నల్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే ప్రమాదాలను నివారించవచ్చని ప్రయాణికులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే కుప్పానగర్ సమీపంలో ఏడు ప్రమాదకరమైన రోడ్డు మలుపులు ఉన్నాయి. కుప్పానగర్ శివాజీ విగ్రహం సమీపంలో ఇప్పటికే ఇద్దరు వ్యక్తులు ప్రమాదాల్లో మృతి చెందారు. అనేక మూగజీవులు ప్రాణాలు కోల్పోయాయి. కుప్పానగర్ శివారులోని జట్టప్ప బా వి మూల, మల్లన్న గుట్ట క్రాస్ రోడ్, శివాజీ విగ్రహం. ప్రభుత్వ పాఠశాల, హైమద్ దర్గా, గొల్ల రవి పాలం వద్ద ప్రమాదకరమైన మలుపులు ఉన్నా యి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు ప్రమాదాలన్నీ నివారణ చర్యలు చేపట్టాలని ప్రయాణి కులు, వాహనదారులు ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# అంకుషాపుర్ గ్రామంలో లోక్ అదాలత్ అవగాహన కార్యక్రమం

**సత్వర న్యాయం కావాలంటే లోక్ అదాలత్ ఒకటే మార్గం**
**పారా లీగల్ వాలంటర్ అంబాల నరేందర్**




**భూపాలపల్లి,నేటిధాత్రి:** టేకుమట్ల మండలం అంకుషాపుర్ గ్రామంలో పారా లీగల్ వాలంటర్ అంబాల నరేందర్ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ పై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. మండలంలోని అంకుషాపుర్ గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద గ్రామ పెద్దలు గ్రామ ప్రజల తో కలిసి లోక్ అదాలత్ పై గ్రామ ప్రజలు కు అవగాహన కార్యక్రమం నిర్వహించి అందులో భాగంగా అంకుషాపుర్ గ్రామంలో పారా లీగల్ వాలంటర్ అంబాల నరేందర్ మాట్లాడుతూమాట్లాడుతూ లోక్ అదాలత్ ను వినియోగించుకోండి సమస్యలను పరిష్కరించుకోవాలని, సత్వర న్యాయం కావాలంటే లోక్ అదాలత్ ఒక్కటే మార్గమని, చిరకాలంగా కోర్టు నందు పరిష్కారం కానీ నిలిచిపోయిన మీ కేసులను లోక్ అదాలత్ ద్వారా తక్కువ వ్యవధిలో ఖర్చు లేకుండా మీ కేసులను పరిష్కరించుకోవచ్చని మార్చి 28 రోజున జిల్లా కోర్టులో లోక్ అదాలత్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తునికకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలి

**తునికాకు సేకరణకు సంబంధించిన పనులు ప్రారంభించాలి**
**కట్ట రేటు ?10 కు పెంచాలి......**
**తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్**



**భూపాలపల్లి,నేటిధాత్రి:** తునికి ఆకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి తునికాకు శాఖకు సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించాలని తెలంగాణఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ వరి పంట తర్వాత పోనికాకు రెండవ అతిపెద్ద పంటగా ఉ ందని అట్లాంటిది ఫిబ్రవరి నెల పూర్తి కావస్తున్న టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి కొమ్మ కొట్టే పనులు పూర్తి చేయకపోవడం చూస్తుంటే పేదలకు ఉపాధి కల్పించడంలో ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్య వైఖరి కనపడుతుందని వారు విమర్శించారు. ఇప్పటివరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రెండు డివిజన్లో 30 యూనిట్లుకు గాను 188 కల్లాలు ఉండగా అందులో ఇప్పటివరకు ఐదు యూనిట్లు 34కల్లాలకు మాత్రమే టెండర్లు అయ్యాయని, ఇంకా 25 యూనిట్లు ఎక్కువగాను 150 కల్లాలు సేల్ కావాల్సి ఉందని ఈనెల చివరి వరకు టెండర్ల ప్రక్రియ పూర్తి కాకపోతే ప్రభుత్వమే తునికకు సేకరణకు సంబంధించిన పనులు ప్రారంభించాలని, అదేవిధంగా కట్టకు పది రూపాయలు నిర్ణయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనియెడల మార్చి ఫస్ట్ నుండి ఆందోళన పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు.


# ఎంహెచ్.పిఎస్ జిల్లా కన్వీనర్గా తిక్కరాజు మాదిగ ఎన్నిక

**భూపాలపల్లి,నేటిధాత్రి:** మాదిగ హక్కుల పరిరక్షణ సమితి భూపాలపల్లి జిల్లా కన్వీనర్గా తిక్కరాజు మాదిగను నియమించినవ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ అనంతరం తిక్క రాజుకు నియమక పత్రాన్ని అందివ్వడం జరిగింది ఈ సందర్భంగా తిక్కరాజు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినందుకు సంఘం కోసం సంఘం అభివృద్ధి కోసం పనిచేస్తానని వారు అన్నారు



# తొలగించిన అర్బన్ ఏరియా ఆసుపత్రిని తిరిగి అందుబాటులోకి తేవాలి.

**కౌన్సిల్ సమావేశంలో గాళంఎత్తిన కౌన్సిలర్..అదేవిధంగా ఇళ్ల మొటేషన్లు అయ్యేలా కరెంట్ మీటర్ల కు పర్మిషన్లు అందేలా చూడాలి..35 వ వార్డుకు చెందిన కౌన్సిలర్ ప్రవీణబేగం..**




**జహీరాబాద్,నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీ రాబాద్ పట్టణంలోని శాంతినగర్ ప్రజలంద రికీ అందుబాటులో ఉండే ఆరోగ్య నిమిత్తం గత ప్రభుత్వం ఏరియా అర్బన్ ఆసుపత్రిని ఏర్పాటు చేయగా రెండు మూడు నెలల క్రితం దాన్ని తొలగించడం జరిగింది. మంగళవారం నాడు మున్సిపల్ మున్సిపల్ సర్వసభ సమావేశంలో 35వ వార్డుకు చెందిన కౌన్సిలర్ ప్రవీణబేగం కౌన్సిల్ లో గుర్తు చేస్తూ మళ్లీ ఆసుపత్రిని సద్వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ కౌన్సిల్లో గాళం విప్పడం జరిగింది. అదేవిధంగా ఐడిఏయంటి కాలానికి సంబంధించిన నిరుపేదలు ఇండ్లు కట్టుకోగా వాటికి అసెస్మెంట్ లు కావచ్చు, రిజిస్ట్రే షన్లు కావచ్చు, కరెంట్ మీటర్లు ఇవ్వకపోవడం శోచ నీయకరమైన విషయమని, కావున వాటన్నిటిని పరి గణించి వాటిని కూడా మీ దృష్టిలో ఉంచుకొని వెంటనే అసెస్మెంట్ లు గానీ, రిజిస్ట్రేషన్లు గాని,మొ టేషన్లు గాని, ఐడిఎయంటి కాలనీలో ఇల్లు కట్టుకున్న ప్రతి ఇంటికి పర్మిషన్ ఇవ్వాలని యంపిని, మున్సిపల్ చైర్మన్ ను కమిషనర్ ను, కౌన్సిల్ సర్వసభ సమావేశంలో ఆమె కోరారు..

# గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పాత్ర కీలకం...



**జహీరాబాద్,నేటిధాత్రి:** ఝరాసంగం మండల మేడపల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామ నూతన సర్పంచ్ కొల్లూరు అరుణ ఆదేశాల మేరకు ఉప సర్పంచ్ మజహర్ అహ్మద్, గ్రామ కార్యదర్శి కాంచన రాథోడ్ నేతృత్వంలో గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతన సర్పంచ్ గ్రామ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో పనులను చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీటి సమస్య, వీధి దీపాలు తదితర సమస్యలపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా దశలవారీగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందే విధంగా చూడాలని పేర్కొన్నారు. నూతన సర్పంచ్ గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. పారిశుద్ధ్య పనులపై గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బంటు శేఖర్, సిహెచ్ నిర్మలా లక్ష్మణ్, స్వప్న దిలీప్, రాములు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు

# రోడ్ల దుస్థితిపై ప్రజల ఆవేదన: పాలకులపై నిప్పులు



**జహీరాబాద్,నేటిధాత్రి:** గత 5 సంవత్సరాలుగా రోడ్ల పరిస్థితి మారలేదని, సర్పంచ్లు మారుతున్నా రోడ్లు మాత్రం అలాగే ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ 10 సంవత్సరాలు, రేవంత్ రెడ్డి 26 నెలలు పాలించినా పరిస్థితి మారలేదని, జహీరాబాద్ ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. బడికి వెళ్లే పిల్లలు, కాలేజీలకు వెళ్లే అమ్మాయిలు, పనికి వెళ్లే కూలీలు రోడ్ల వల్ల ఇబ్బందులు పడుతున్నారని, బడంపేట్ సర్పంచ్లు కూడా రోడ్ల సమస్యను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రింగ్ రోడ్లు ఉ న్న చోట్ల, లేని చోట్ల కూడా ఇదే పరిస్థితి అని, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఓట్లు మాత్రమే కావాలని పాలకులు చూస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే ఒకసారి వచ్చి ప్రజల ఇబ్బందులను చూడాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కోహీర్ మండలంలో రోడ్లు బాగుచేయాలని లేదా కొత్త రోడ్లు వేయాలని కోరుతున్నారు.

# కొమ్మాల జాతర ప్రాశస్త్యాన్ని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు

**కొమ్మాల జాతర బ్రహ్మోత్సవాలపై కలెక్టర్ సమీక్ష**
**మార్చి 3 నుంచి 8 వరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు**
**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి....వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..**



**నర్సంపేట,నేటిధాత్రి:** కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జాతర ప్రాశస్త్యాన్ని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా పౌర సంబంధాల శాఖతో సమన్వయం చేసుకుని ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆలయ కార్యనిర్వాహక అధికారిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద కలెక్టరేట్ లో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 3 నుంచి మార్చి 8 వరకు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పోలీస్, ఆరోగ్య, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ, పౌర సంబంధాల, అగ్నిమాపక తదితర శాఖలు సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధంచేసి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. జాతర సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో విద్యుత్ అలంకరణలు, చలువ పందిళ్లు, క్యూ లైన్లు, త్రాగునీటి సదుపాయం, అన్నదాన కార్యక్రమాలు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, వైద్య శిబిరాలు, శానిటేషన్ చర్యలు సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జాతర ప్రాశస్త్యాన్ని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా పౌర సంబంధాల శాఖతో సమన్వయం చేసుకుని ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆలయ కార్యనిర్వాహక అధికారిని సూచించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవో సుమ, గీసుకొండ తహసీల్దార్ రియాజుద్దీన్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి: ఎంపీ సురేష్ కుమార్



**జహీరాబాద్,నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ పురపాలక సంఘంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో, స్థానిక ఎంపీ సురేష్ కుమార్ శేట్కార్ మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్, మరియు గౌరవ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా, జహీరాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో కమీషనర్ జైత్ రాం, ఎంఆర్ఏ దశరథ్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్. డెయిరీ ఆధ్వర్యంలో పుస్తెమట్టలు అందజేత...



**తంగళ్ళపల్లి నేటి ధాత్రి...** తంగళ్ళపల్లి మండలం.నరసింహుల.పల్లి గ్రామంలో యాదవ రెడ్డి యదా.లక్ష్మి కూతురు వివాహానికి.పుస్తె. మట్టలు. అందజేసిన కరీంనగర్ డైరీ. ఈ సందర్భంగా చిన్న లింగాపూర్ రూట్ సూపర్వైజర్ గడ్డం సతీష్ రెడ్డి మాట్లాడుతూ. కరీంనగర్ డైరీ. అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అందులో భాగంగా .కళ్యాణమస్తు పథకంలో. భాగంగా ఆడబిడ్డ పెళ్లికి ఇస్తే మట్టలు అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు తంగళ్ళపల్లి మండలం .నరసింహుల.పల్లి గ్రామంలో పాడి రైతు కొండేటి యాదిరెడ్డి.యాదలక్ష్మి ల కూతురు వెన్నెల వివాహం జరుగుతుండగా వారి వివాహానికి కరీంనగర్ డైరీ. ఆధ్వర్యంలో.పుస్తె .మట్టల పథకంలో భాగంగా .అడవిడ్డ పెళ్లికి అందజేయడం జరిగిందా ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. నరసింహుల.పల్లి పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు మంద దేవయ్య. డైరెక్టర్లు.కోశీడేటి.రాములు. పల్లె నర్సింలు. సెక్రెటరీ గో డిసెలబాబు. తదితరులు పాల్గొన్నారు

# యాదవ సంఘం అడిషనల్ బిల్డింగ్ పనులు ప్రారంభం...



**తంగళ్ళపల్లి నేటి ధాత్రి...** తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో యాదవ సంఘం బిల్డింగ్ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండేపల్లి గ్రామంలో యాదవ సంఘం అడిషనల్ బిల్డింగ్ కు. ఐదు లక్షల .రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగిందని. ఇట్టి కార్యక్రమంలో మండే పల్లి గ్రామ సర్పంచ్. గాధగోని సాగర్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహ గౌడ్. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్. ఉప సర్పంచ్. యాస.సందీప్. మహిళా మండలి అధ్యక్షురాలు ధర్మారెడ్డి .హరికరెడ్డి. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆసాని మహిపాల్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి. లింగాల భూపతి. మూర్తి మహిపాల్ రెడ్డి. చంద్రారెడ్డి. వార్డు సభ్యులు.బోడపట్ల. రాకేష్. బండి రేణుక. యాదవ సంఘం అధ్యక్షులు కాసాని శ్రీనివాస్. ఉపాధ్యక్షులు .గుంటి శ్రీనివాస్. ప్రధాన కార్యదర్శి బండి చేన్న. రమేష్. క్యాషియర్. ఒగ్గు మల్లేశం. సలహాదారులు బండి శ్రీకాంత్. కనకయ్య. అమరగోశీడ. ప్రభుదాస్. జగ్గానిమల్లేశం. మాజీ అధ్యక్షులు.అమరగోండ మొండయ్య.ఏనుగుల దేవయ్య తదితరులు పాల్గొన్నారు

# మౌలిక సదుపాయాల కల్పనలకు కృషి 21 వ వార్డు కౌన్సిలర్ జైనాబ్ బేగం

**ఖాదర్ నగర్ వాగులో పేరుకుపోయిన చెత్త తొలగింపు**



**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్: ఫయాజ్ నగర్ వార్డులో నెలకొని ఉన్న సమస్యలను సమూలంగా పరిష్కరించి కాలనీ వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించెందుకు కృషి చేస్తామని 21 వ వార్డు కౌన్సిలర్ జైనాబ్ బేగం అన్నారు. శుక్రవారం నాడు పట్టణంలోని ఫయాజ్ నగర్ వార్డులో భాగమైన ఖాదర్ నగర్ కాలనిలో గల వాగులో పూర్తిగా చెత్తతో నిండిపోవడంతో మురికి నీటి ప్రవాహానికి అడ్డుకట్ట పడటంతో కౌన్సిలర్ ప్రతినిధి మొహమ్మద్ అక్రం జేసిబి యంత్రం సహాయంతో చెత్తను తొలగింపజేసి వాగులో నీటిని సజావుగా వెళ్లేందుకు చెత్తను తీసివేయించారు. ఈ సందర్భంగా అక్రం మాట్లాడుతూ వార్డు ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ కాకుండా ప్రభుత్వం పంపిణీ చేసిన చెత్త బుట్టలో వేసి తడి మరియు పొడి చెత్తను వేరువేరుగా వేసి ట్రాక్టర్ లో వేయాలని కోరారు.

# జమ్మికుంట మున్సిపాలిటీ 3, 4,వ వార్డుల్లో సమస్యల పరిశీలన అభివృద్ధి పనుల ప్రారంభం



**జమ్మికుంట, నేటిధాత్రి:** బుధవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ దిలీప్ , వైస్ చైర్మన్ జావీద్, లు 3వ మరియు 4వ వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు, ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్నారు. స్థానికులతో మాట్లాడి, రోడ్లు మరియు మురుగు కాలువల (మోరీ)ల సమస్యలను పరిశీలించి, వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.దాదాపు 30 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారి పనులను బుధవారం నాడు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ అజయ్, 3వ వార్డు కౌన్సిలర్ రాజు, 20వ వార్డు పరశురాంలతోపాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తామని నాయకులు తెలిపారు.

# బిఆర్ఎస్ లో 50 మంది కాంగ్రెస్ నాయకులు చేరిక



కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి, ఎంఎల్ఏ చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్, నేటిధాత్రి:** బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే వారికి ఎల్లపుడు గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి, ఎంఎల్ఏ చామకూర మల్లారెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయం బోయినపల్లి లో జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ, అలియాబాద్ మున్సిపాలిటీ మురహరిపల్లి 13వ వార్డ్ కాంటెస్టెడ్ ఇండిపెండెంట్ అభ్యర్థి దార రాజశేఖర్ మరికొంత మంది నాయకులు, కార్యకర్తలతో కలసి కాంగ్రెస్ పార్టీని విడి బిఆర్ఎస్ పార్టీ చేరగా మల్లారెడ్డి బిఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించారు. వీరితో పాటు దండు చంద్ర శేఖర్, దార బాబు దార అశోక్, దార విజయ్, దార యాదగిరి, మల్యాల వెంకటేష్ చారీ, మల్యాల గోపాల్ చారీ, మల్యాల రాము చారీ, మద్దుల రాజు రెడ్డి, అక్షిత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాంరెడ్డి, సత్యం, గణేష్, భరత్, దిలీప్, ప్రణయ్, వెంకటేష్, బాలు రాయి, సాయి, దాదాపు 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యూసుఫ్ బాబా, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, పార్టీ నాయకులు సంజీవ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ అమ్మాయి పెండ్లికి ఆర్థిక సహాయం చేసిన జేకో ఉద్యోగులు



**భూపాలపల్లి ,నేటిధాత్రి:** చెల్పూర్ పాపయ్య పల్లెలోని అనాధ అమ్మాయి శీలం సంధ్య పెండ్లికి జేకో కెటిపిపి మహిళ ఉద్యోగుల సహకారంతో పెండ్లికి సరిపోయే వంటసామాగ్రి దుప్పట్లు కొంత నగదు చీర సారెలు వేనవామలు పెట్టే విధంగా పెట్టుబోతలు పెట్టడం జరిగింది, నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వాదించారు సహాయం చేసిన జేకో కెటిపిపి మహిళ ఉద్యోగుల ఆడపడుచులకు ప్రతి ఒక్కరికి తన ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు, మహిళలు ఇలా ఒకటిగా కలిసి సహాయం చేయడం చాల గొప్ప విషయం ఇలాంటి ఆడపడుచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# జాతీయ స్థాయి మహిళా సాధికారత శిక్షణకు జిర్లపల్లి గ్రామ సర్పంచ్ అమరేశ్వరి శివమణి ఎంపిక

**జహీరాబాద్, నేతిధాత్రి:**



జాతీయ స్థాయి మహిళా సాధికారత శిక్షణ కార్యక్రమానికి ఎంపికైనందుకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ ఝురాసంగం మండల జిర్లపల్లి గ్రామ సర్పంచ్ అమరేశ్వరి శివమణిని ఈ సందేశం అభినందిస్తోంది. హౌసర్పంచ్ అమరేశ్వరి శివమణి జాతీయ స్థాయి మహిళా సాధికారత శిక్షణకు ఎంపికయ్యారు. హౌసంగారెడ్డి జిల్లా నుండి ఎంపికైన ఐదుగురు సర్పంచ్‌లలో ఆమె ఒకరు. హౌతక్కువ సమయంలోనే గ్రామానికి గుర్తింపు తెచ్చినందుకు ఆమెను అభినందిస్తూ ఒక సందేశం ఉంది.

# కులం గొడవల్లో అభం శుభం తెలియని పసిబిడ్డ మృతి చాల బాధాకరం

ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి



బుధవారం ప్రజా సంక్షేమ వేదిక (సామాజిక సేవా సంస్థ) సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిధిగా రఘుపతి హాజరయ్యారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర గట్టు మల్లన జాతరలో తక్కువ కులం ఎక్కువ కులం గొడవల్లో చిన్నారి మృతికి కారకులను కటినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు. సమాజంలో కుల అసమానతలు తక్కువ కులం ఎక్కువ కులం అనే పిచ్చి భ్రమలో కొందరూ ఎదుటి వారికి హేళనగా అంటరాని చూస్తూ అహంకారంతో ప్రవర్తించడం నేటికి చూడటం దుర్మార్గం పెద్ద తప్పు దేవాలయాల్లో విద్యాలయాల్లో మరియు సమాజం అన్నిచోట్ల నాది ఆ కులం నీదీ ఈ కులం వాళ్ళు తక్కువ వీళ్ళు ఎక్కువ అనే భావన పూర్తిగా ఒదిలెయ్యాలి సమాజం లో అందరూ సోదర సోదరి భావంతో జీవించాలి అన్నారు. కుల వ్యవస్థ లింగ వ్యవస్థ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జున్ను జయ,పుచ్చ సమ్మయ్య,శనిగరపు శ్రీనివాస్,మునగాల అశోక్ మరియు ఏకు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.



- అందరికీ అనుకూలంగా భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి....
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

**ములుగు, నేటిధాత్రి:** జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులకు, ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా సుందరంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంధాలయ చైర్మన్ బానోతు రవి చందర్, ములుగు మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి లతో కలసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్ని నిర్మాణ పనులను నాణ్యత తో పూర్తి చేయాలని, అనుకున్న సమయానికి ముందుగానే అందుబాటులోకి తీసుకురావడానికి సంబంధిత అధికారులు, గుత్తేదారు చోరువ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి 108 ఆదిశంకరాచార్యుల విగ్రహాల ఏర్పాటుకు శ్రీకారం



**జహీరాబాద్, నేటిధాత్రి:** రాష్ట్రవ్యాప్తంగా జగద్గురు ఆదిశంకరాచార్యుల 108 విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ తెలిపారు. సంగారెడ్డిలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మొదటి విగ్రహాన్ని బర్దిపూర్ లోని ఆశ్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అఖండ మహామండలేశ్వర్ సిద్దేశ్వరానంద స్వామి కూడా పాల్గొన్నారు.

# మదీనాగూడ హనుమాన్ మందిర షెడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షల విరాళం: వాలా హరీష్ రావు ఉదారత

**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:**



మదీనాగూడ డివిజన్ పరిధిలోని ఆర్‌టిసి కాలనీ హనుమాన్ మందిర అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాలా హరీష్ రావు భారీ ఆర్థిక సాయం ప్రకటించారు. మందిర ఆవరణలో భక్తుల సౌకర్యార్థం నిర్మించ తలపెట్టిన భారీ షెడ్డు నిర్మాణం కోసం ఆయన తన స్వంత నిధుల నుంచి రూ.5,00,000 విరాళంగా



అందజేశారు. ఈ సందర్భంగా మదీనాగూడ అభివృద్ధి కాంక్షించే నాయకులు మిద్దెల మల్లారెడ్డి మాట్లాడుతూ.. మదీనాగూడ డివిజన్‌పై ప్రత్యేక మమకారంతో, కాలనీ వాసుల కోరిక మేరకు తక్షణమే స్పందించి నిధులు కేటాయించిన హరీష్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, ప్రజా ప్రయోజనాలకు వాలా హరీష్ రావు ఎల్లప్పుడూ ముందుంటారని ఆయన కొనియాడారు. మదీనాగూడ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని, ఈ నిర్మాణంతో కాలనీ వాసులకు, భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని మల్లారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొని హరీష్ రావు ధన్యవాదాలు తెలిపారు.

# టీఆర్పీ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలిగా అనిత ఎన్నిక



**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రేగొండ మండల టీఆర్‌పీ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా సాధు అనిత శ్రావణ్ ని నియమించడం జరిగింది. అలాగే పలువురు నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పాలనేనని స్పష్టం చేశారు. తీన్మార్ మల్లన్న నేతృత్వంలో 2028లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి రానుందని, బీసీ ముఖ్యమంత్రిగా తీన్మార్ మల్లన్న ని చేయడమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం నుంచి తొలి ఎమ్మెల్యే స్థానాన్ని సాధించడమే లక్ష్యంగా, క్షేత్రస్థాయిలో గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను ఏకం చేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# సత్యనారాయణకు నివాళులర్పించిన మార్కెట్ చైర్మన్



**నర్సంపేట,నేటిధాత్రి:** నర్సంపేట పట్టణానికి చెందిన చిలువేరు సత్యనారాయణ గత సంవత్సరం మరణించగా బుధవారం పట్టణ పద్మశాలి గార్డెన్ లో సంవత్సరీకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవి,నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రవేష్ రజినీ భారతి హాజరై ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కమిటి సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక సహాయం



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** సైదాపురం గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితుడు మోత్కుపల్లి నరసింహులు ఆరోగ్యం బాగా లేనందున ఆర్థిక ఇబ్బందులు ఉండటం వలన కోనాపురం రాజు తనవంతు స్వయంగా చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి 15000 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవడం జరిగింది. అలానే ప్రతి నెల మెడిసిన్ ఖర్చు ఇస్తానని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వడం జరిగింది. అలానే కోనాపురం రాజు వెంట వారి యొక్క స్నేహితులు పల్లెపాటి సత్యం. గుండ్లపల్లి రాము కరుణాకర్ మోత్కుపల్లి నరసింహు లు ఇంటికి వెళ్లడం జరిగింది. ఆ కుటుంబాన్ని ఆదుకొని వారికి మనోధైర్యం ఇచ్చారు.

# అప్పయ్య పల్లి గ్రామంలో గ్రామ సభ



సర్పంచి ఎలుక పెల్లి రమేష్

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా డాక్టర్ నిహారిక రావడం జరిగింది సర్పంచి మొదటిగా గ్రామంలో ఉన్న సమస్యలు వార్డు సభ్యుల ను అడిగి తెలుసుకున్నారు కొన్ని సమస్యల మీద తీర్మానాలు రాయడం జరిగింది సర్పంచి శ్రీ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలు జరగబోయే అభివృద్ధి రాబోయే రోజుల్లో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి



గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నా ను అందరూ సహకరించాలని గ్రామంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయాలని ఎవరికి కష్టం వచ్చినా గ్రామంలో ఏ సమస్య వచ్చినా అందరం కలిసికట్టుగా పనిచేయాలని మీకు తెలిసిన ఏమైనా సూచనలు సలహాలు మాకు అందించాలని వార్డు సభ్యులను ఉప సర్పంచ్ ని సభకు విచ్చేసిన అధికారులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనిపర్తి వినయ్ కుమార్ కార్యదర్శి చంద్రగిరి రాకేష్ వార్డు సభ్యులు ఒంటేరు రమ్య ఎలుక పెల్లి సంధ్య కొప్పుల దేవేందర్ పిల్లి సప్న బుర్రి నరేష్ అంగన్వాడి టీచర్ ఏఎన్ఎం ఆశా వర్కర్ కారోబార్ రాజు పాల్గొనడం జరిగింది

# పందిరి వారి కళ్యాణ కానుక



**మెట్ పల్లి, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల వాల్గొండ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర త్రికూట ఆలయ కమిటీ చైర్మన్ పందిరి నాగరాజు గ్రామంలో పల్కికొండ గంగరాజాం – రాజు రెండవ కుమార్తె ఐనా తులసి అనే అడపడుచుకు కళ్యాణ కానుక గా పట్టు చీరను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి నుండి తన గ్రామములో ఏ ఆడపడుచు కళ్యాణం జరిగిన ఆ ఆడపడుచుకు కళ్యాణ కానుకగా తన వంతు పట్టుచీరను తను ఎన్ని రోజులు దేవాదాయ కమిటీ చైర్మన్ గా ఉంటానో అన్ని రోజులు గ్రామంలో కుల మత భేదాలు ఏది లేకుండా ప్రతి ఆడపడుచుకు ఈ కళ్యాణ కానుకను అందజేస్తున్నట్టు ఆయన తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఆడపడుచు తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# డయాబెటిస్ ఉన్నవారికి అద్భుతంగా పనిచేసే మూలికలు..



మారిన జీవనవిధానం, ఆహారపు అలవాట్ల కారణంగా తలెత్తే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల్లో డయాబెటిస్ కూడా ఒకటి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్య బారిన పడుతున్నారు. డయాబెటిస్ బారిన పడితే జీవితాంతం మందులు మింగాల్సిందే. అంతేకాకుండా రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండడం వల్ల శరీరంలో ఇతర అవయవాల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కనుక డయాబెటిస్ ను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని రకాల మూలికలను వాడడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడడంతో పాటు తీపి తినాలన్న కోరిక కూడా తగ్గుతుందని వారు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ మూలికలను తీసుకోవడం వల్ల అడాప్టోజెన్ ఒత్తిడి తగ్గడంతో పాటు జీవక్రియ కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచే మూలికలు ఏమిటో.. ఇప్పుడు తెలుసుకుందాం.బ్లడ్ షుగర్ మానిటర్స్

### మెంతులు, దాల్చిన చెక్క..

రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో మెంతులు మనకు ఎంతో సహాయపడతాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. మెంతులను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీతో పాటు ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు, శరీర జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. క్రమం తప్పకుండా మెంతి నీటిని తీసుకోవడం, మెంతులను నానబెట్టి తీసుకోవడం, వంటల్లో మెంతులను వాడడం వల్ల టైప్ 2 డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రోజూ అర టీ స్పూన్ దాల్చిన చెక్క పొడిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సామర్థ్యం పెరుగుతుంది. భోజనం తరువాత వచ్చే గ్లూకోజ్ స్పైక్స్ తగ్గుతాయి. ఓట్ మీల్, స్మూతీ, మసాలా టీ వంటి వాటితో దాల్చినచెక్క పొడిని కలిపి తీసుకోవడం వల్ల రుచిగా ఉండడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే దాల్చిన చెక్క ప్రతికూల ప్రభావాలను కూడా చూపిస్తుంది కనుక దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం చాలా అవసరం.

### పొడపత్రి, కాకరకాయ..

అలాగే మధునాశిని అని పిలువబడే మూలికను తీసుకోవడం వల్ల తీపి తినాలనే కోరిక తగ్గుతుంది. దీనిని పొడపత్రి అని కూడా పిలుస్తారు. ఈ మొక్క ఆకులను నమలడం లేదా టీ లో వేసి తీసుకోవడం వల్ల చక్కెర శోషణ తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో కాకరకాయ కూడా మనకు సహాయపడుతుంది. పరగడుపున కాకరకాయ జ్యూస్ తాగడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. తులసి ఆకులను నేరుగా నమలడం లేదా కషాయం చేసి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్తాయిలు సమతుల్యంగా ఉంటాయి. తులసి ఆకులను తీసుకోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కార్టిసాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అలోవెరా జ్యూస్ ను తాగడం వల్ల ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జ్యూస్ మాత్రమే కాకుండా అలోవెరా సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది.

### జాగ్రత్తలు తప్పనిసరి..

మనుపసుపు అనే మూలిక కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీనిని దారుహరిద్ర అని కూడా పిలుస్తారు. దీనిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. వేపను తీసుకోవడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు సహజంగా తగ్గుతాయి. వేపను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ గ్రాహక శక్తి పెరుగుతుంది. ఈ విధమైన మూలికలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ మూలికలను తీసుకునే విషయంలో జాగ్రత్త అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ మూలికలను తీసుకోవడం నెమ్మదిగా ప్రారంభించాలి. మొదటగా ఒక్క మూలికను మాత్రమే తీసుకోవాలి. మన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాజాగా, పొడిగా లేదా టీ రూపంలో తీసుకోవాలి. వేప, కాకర వంటి వాటిని పరగడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. డయాబెటిస్ కు ముందు నుండే మందులు వాడే వారు ఈ మూలికలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ, రోజూ వ్యాయామం చేస్తూ ఈ మూలికలను తీసుకోవడం వల్ల మరిన్ని మంచి ఫలితాలను చూడవచ్చు.

# వెల్లుల్లి రెబ్బలను ఇలా తయారు చేసి తాగండి



వెల్లుల్లిపాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లి వంటకాలకు రుచిని అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. అందుకనే రోజూ ఉదయం 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినాలని చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని తినడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ వెల్లుల్లి రెబ్బలను నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. ఇందులోనే అవసరం అనుకుంటే రుచి కోసం కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఈ వెల్లుల్లి రెబ్బల టీని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. దీన్ని తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో వెల్లుల్లి ఎంతగానో పనిచేస్తుంది.

# సపోటా పండ్లలో అనేక పోషకాలు



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

# మన వంటల్లో చింతకాయలను ఉపయోగిస్తే ఎక్కువ మేలు

చింత పండను మనం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. పప్పు, చారు, సాంబార్ వంటి వంటలతోపాటు పులిహోర, స్వీట్లు, పులసు వంటి వంటల్లోనూ చింత పండును వేస్తుంటారు. ఇది చాలా పుల్లగా ఉంటుంది కనుక వంటల్లో వేసి పులుపు కోసం ఉపయోగిస్తుంటారు. చింత పండును వేస్తే వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే మీకు తెలుసా..? చింత పండు కన్నా చింత కాయల్లోనే అధిక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు చింతకాయల్లో ఉంటాయి. చింతపండు కన్నా చింతకాయలను ఉపయోగిస్తేనే ఎక్కువ మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత కాయలను నేరుగా తినలేరు. కానీ వీటిని వంటల్లో ఉపయోగించవచ్చు. వీటితో పచ్చడి, సూప్. కూరలు, పులిహోర వంటివి చేసి తినవచ్చు. దీంతో పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**అధికంగా విటమిన్ సి..**

చింతపండులో కన్నా చింతకాయల్లోనే విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల చింత పండు కాస్త తియ్యగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ కాయ మాత్రం చాలా పుల్లగా ఉంటుంది. అందుకు అందులో ఉండే విటమిన్ సి నే కారణం అని చెప్పవచ్చు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు చింతకాయలు ఎంతగానో మేలు చేస్తాయి. అందుకనే గర్భంతో ఉన్న మహిళలను చింతకాయలు తినాలని చెబుతుంటారు. వారికి కూడా

ఆ సమయంలో పుల్లగా ఏమైనా తినాలని అనిపిస్తుంది. అందువల్ల

ఆ సమయంలో చింతకాయలను తింటే మేలు జరుగుతుంది.

**మలబద్దకానికి చెక్..**

చింతకాయలను తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. చింత పండులో ఇది తక్కువగా ఉంటుంది. చింతకాయలను తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్దకం తగ్గిపోతుంది. చింతకాయల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. చింతకాయలు సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా కూడా పనిచేస్తాయి. ఎంతటి తీవ్ర మలబద్దకాన్ని అయినా సరే తగ్గిస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. చింతకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చింత పండు కన్నా ఆకుపచ్చ రంగులో ఉండే కాయల్లోనే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాయ పండుగా మారే కొద్దీ అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం తగ్గుతుంది. చింతకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**వాపులు, నొప్పులకు..**

చింతకాయల్లో యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చింతకాయల్లో ఉండే సమ్మేళనాలు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు షుగర్‌ను నియంత్రిస్తాయి. అందువల్ల డయాబెటిస్

ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. చింతకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను సంరక్షిస్తాయి. ఈ కాయల్లో ప్రొ సయనైడిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్‌ను క్లీన్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా చింతకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ కాయలను తింటే గ్యాస్ సమస్య రావచ్చు. అలాంటి వారు చింతకాయలకు దూరంగా ఉండాలి.

# కలిపి తీసుకుంటే కష్టమే!



మాంసాహారం, పాలు ఒకేసారి తీసుకోవద్దని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం మాంసాహారం-పాలను 'విరుద్ధ ఆహారం'గా పిలుస్తారట. అందుకే, ఈ రెండిటినీ కలిపి తీసుకుంటే లేనిపోని ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. ఇందుకు కారణాలు చెబుతూ.. మాంసం వేడిచేసే గుణాన్ని కలిగి ఉంటుంది. పాలు చలువ చేస్తాయి. కాబట్టి, ఈ రెండూ కలిపి తీసుకున్నప్పుడు జీర్ణ ప్రక్రియలో అసమతుల్యత ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా.. పాలు, మాంసంలో ప్రొటీన్స్, పోషకాలు రెండూ అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి, ఈ రెండిటినీ కలిపి తీసుకోవడం వల్ల.. జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతుందట. కడుపు ఉబ్బరం, అజీర్ణం, కడుపు నొప్పి, వికారం లాంటి సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు. కొందరిలో గుండెల్లో మంట కూడా వస్తుందట. కాబట్టి, మాంసాహారం తిన్న తర్వాత కనీసం 2 నుంచి 3 గంటల విరామం ఇచ్చిన తర్వాతే పాలు తాగడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక చేపలు తిన్న తర్వాత పాలు తాగితే.. తీవ్రమైన అలర్జీలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

# ఓట్స్ ను రోజూ తింటే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే.. మిస్ చేసుకోకుండా తినండి..!

మన ఆరోగ్యానికి మేలు చేసే తృణ ధాన్యాలల్లో ఓట్స్ కూడా ఒకటి. వీటిలో బీటా గ్లూకాన్ అని పిలువబడే కరిగే ఫైబర్ తో పాటు అవెనాంత్రామైడ్స్ అని పిలువబడే యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ఓట్స్ ను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, షుగర్ ను అదుపులో ఉంచడంలో, బరువును తగ్గించడంలో, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో ఇలా అనేక రకాలుగా ఓట్స్ మనకు సహాయపడతాయి. వీటిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఓట్స్ ను ఆహారంగా తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### కొలెస్ట్రాల్ తగ్గేందుకు..

ఓట్స్ ను తీసుకోవడం వల్ల వీటిలో ఉండే ఫైబర్ పేగుల్లో ఉండే కొలెస్ట్రాల్ ను బంధిస్తుంది. తద్వారా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. వీటిని తరచూ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ దాదాపు 5 నుండి 10 శాతం వరకు తగ్గుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఓట్స్ ను తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్స్ రక్తంలోకి నెమ్మదిగా ప్రవేశిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు వెంటనే పెరగకుండా ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ తో బాధపడే వారు ఓట్స్ ను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిల్లో హెచ్చు తగ్గులు రాకుండా ఉంటాయి. అలాగే ఓట్స్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల దీనిలో ఉండే ఫైబర్ ధమనుల ఆరోగ్యానికి మద్దతును ఇస్తుంది. దీంతో సిస్టోలిక్ బిపి అదుపులో ఉంటుంది. ఓట్స్ ను 8 వారాల పాటు తీసుకోవడం వల్ల



సిస్టోలిక్ బీపీ 2 నుండి 3 ఎమ్ఎమ్ హెచ్‌జి వరకు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

### బరువు తగ్గాలంటే..

అధిక రక్తపోటుతో బాధపడే వారు ఓట్స్ ను రోజూ తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. ఓట్స్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి త్వరగా వేయకుండా ఉంటుంది. దీంతో మనం క్యాలరీలను తక్కువగా తీసుకుంటాం. తద్వారా శరీర బరువు అదుపులో ఉంటుంది. ఓట్స్ ను తీసుకోవడం వల్ల పేగులో మంచి బ్యాక్టీరియా శాతం పెరుగుతుంది. మలబద్దకం సమస్య తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఓట్స్ లో మెగ్నిషియం, ఐరన్, ఫాస్పరస్, జింక్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. ఇలా అనేక రకాలుగా ఓట్స్ మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మనం అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని వైద్యులు తెలియజేస్తున్నారు.విటమిన్ సప్లిమెంట్లు

# షుగర్, అధిక బరువు సమస్యలతో బాధపడుతున్నారా..? అయితే ఫైబర్ అధికంగా ఉండే ఈ ఆహారాలను తీసుకోండి..!

దయాబెటిస్ తో బాధపడే వారు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. వారు తీసుకునే ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచేలా, శరీరానికి శక్తిని, పోషకాలను అందించేదిగా ఉండాలి. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండాలంటే ఎక్కువగా ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. ప్రాసెస్ చేసిన ఆహారాల లాగా కాకుండా ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా అడ్డుకుంటుంది. గ్లూకోజ్ శోషణ నెమ్మదించేలా చేస్తుంది. ఇక ఫైబర్ లో కూడా కరిగే ఫైబర్, కరగని ఫైబర్ రెండు రకాలు ఉన్నాయి. డయాబెటిస్ ఉన్న వారు రోజుకు 22 నుండి 35 గ్రాముల ఫైబర్ ను తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఫైబర్ ను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది, శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారు తీసుకోదగిన ఫైబర్ అధికంగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### అవకాడో, బెర్రీ పండ్లు..

దయాబెటిస్ తో బాధపడే వారు అవకాడోను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దాదాపు 100గ్రాముల అవకాడోలో 6.7 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఫైబర్ తో పాటు అవకాడోలో ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు కూడా ఉంటాయి. ఈ కొవ్వులు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎంతో సహాయపడతాయి. మధుమేహంతో బాధపడే వారికి అవకాడో ఒక మంచి పండు అని చెప్పవచ్చు. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ వంటి పండ్లల్లో చక్కెరలు తక్కువగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. 100గ్రాముల రాస్ప్‌బెర్రీల్లో 6.5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిని



తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అదేవిధంగా పియర్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిని తొక్కతో తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. మధ్యస్థంగా ఉండే ఒక పియర్ పండును తినడం వల్ల దాదాపు 6 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. మధుమేహ నిర్వహణకు ఈ పండు ఎంతో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు.

### బ్రోకలీ, పచ్చి బఠానీలు..

ఇక డయాబెటిస్ తో బాధపడే వారు బ్రోకలీని కూడా తీసుకోవచ్చు. ఒక కప్పు బ్రోకలీలో 2.2 గ్రాముల ఫైబర్ ఉంటుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు కూడా అధికంగా ఉంటాయి. క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక బ్రోకలీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి, శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. పచ్చిబఠాణీల్లో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఒక కప్పు పచ్చిబఠాణీలలో దాదాపు 8.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. కనుక భోజనంలో వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. అదే విధంగా డయాబెటిస్ ఉన్న వారు ఓట్స్ ను, బార్లీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది గ్లూకోజ్ శోషణను, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక కప్పు ఉడికించిన బార్లీలో 6 గ్రాములు, అరకప్పు ఓట్స్ లో 4 గ్రాముల ఫైబర్ ఉంటుంది. డయాబెటిస్ తో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చక్కెర స్థాయిలల్లో వచ్చే హెచ్చుతగ్గులు రాకుండా నివారించవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# చిలగడదుంపలను ఇలా తింటున్నారా..? అయితే షుగర్ లెవల్స్ పెరుగుతాయి జాగ్రత్త..!

మన ఆరోగ్యానికి మేలు చేసే దుంప జాతి ఆహారాల్లో చిలగడదుంపలు కూడా ఒకటి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి సహజంగానే తీపి రుచిని కలిగి ఉంటాయి. వీటిలో విటమిన్ ఎ, విటమిన్ సి, మాంగనీస్ వంటి పోషకాలతో పాటు ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని కాల్చుకుని, వేయించి, ఉడికించి అనేక రకాలుగా ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. అయితే వీటిని వండే విధానమే రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు. వాటిని ఎక్కువగా ప్రాసెసింగ్ చేయడంతో పాటు కొన్ని వంట పద్దతుల కారణంగా చిలగడదుంపల గ్లైసెమిక్ ఇండెక్స్ పెరుగుతుందని అలాంటి సమయంలో వాటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

### వేయిస్తే చక్కెరతో సమానం..

చిలగడదుంపను వండే విధానం గ్లైసెమిక్ ఇండెక్స్ ను ఏవిధంగా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. చిలగడదుంపను కాల్చి వంట చేస్తూ ఉంటారు. తొక్క తీసి కాల్చడం వల్ల దీని గ్లైసెమిక్ ఇండెక్స్ 94 వరకు చేరుకుంటుంది. తద్వారా ఇవి అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాల్లో చేరిపోతాయి. కాల్చిన చిలగడదుంపలతో పాటు తెల్లబియ్యం, బంగాళాదుంపలు వంటి వాటిని కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు మరింత పెరుగుతాయి. కాల్చిన చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ షుగర్ వ్యాధి గ్రస్తులు వీటిని కాల్చి తీసుకోకపోవడమే మంచిది. అలాగే చిలగడదుంపలను వేయించడం కూడా మంచిది కాదు. వేయించడం వల్ల వాటిలో ఉండే స్టార్చ్ నిర్మాణం మారుతుంది. వేయించడం వల్ల ఇవి చక్కెరతో సమానంగా మారిపోతాయి. అంతేకాకుండా వేయించడం



వల్ల నూనె కారణంగా వచ్చే అధిక క్యాలరీలు కూడా శరీరంలోకి వెళ్తాయి. దీంతో ఆరోగ్యప్రయోజనాలు తగ్గుతాయి. రక్తంలో చక్కెర, బరువు పెరిగే అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటిని వేయించి తీసుకోకపోవడమే మంచిది.

### ఉడికించి తినడం మంచిది..

చిలగడదుంపలను ఉడికించి తీసుకోవడం అన్నింటి కంటే మంచి పద్దతని నిపుణులు చెబుతున్నారు. ఉడికించడం వల్ల చిలగడదుంపలు సాధారణం నుండి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. ఇవి గ్లూకోజ్ స్థాయిలను కూడా ఎక్కువగా ప్రభావితం చేయవు. ఎక్కువ సమయం ఉడికించడం వల్ల వాటి స్టార్చ్ నిర్మాణంలో మార్పులు వస్తాయి. అలాగే ఉడికించడం వల్ల ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. కనుక షుగర్ వ్యాధి గ్రస్తులతో పాటు ఇతరులు కూడా వీటిని ఉడికించి తీసుకోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు.

అలాగే వీటిని బేక్ చేసి కూడా తీసుకోవచ్చు. బేక్ చేయడం వల్ల ఇవి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. వీటిని ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు లేదా ప్రోటీన్ తో కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి వీటిని వండే విధానంలో వచ్చే తేడాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయని వైద్యులు చెబుతున్నారు. చిలగడదుంపలను కాల్చి, వేయించి తీసుకోవడానికి బదులుగా ఉడికించి, బేక్ చేసి తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి మరింత మేలు కలుగుతుందని వారు సూచిస్తున్నారు.

- ప్రపంచాన్ని కుదిపేస్తున్న రష్యా--ఉక్రెయిన్ పోరు
- యుద్ధం ఐదో ఏడాదిలోకి... శాంతి ఇంకా దూరంలోనే
- గెలుపెవరికీ కాదు... నష్టాలు మాత్రం ప్రపంచానికే
- నాటో -- రష్యా పోటీలో బలవుతున్న ప్రజల జీవితం
- అణచివేయని అగ్నికుండం: ఉక్రెయిన్ సంక్షోభం కొనసాగుతూనే
- సరిహద్దుల యుద్ధం... ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దెబ్బ
- ఆంక్షలు, దాడులు, రాజకీయాలు... ముగింపు ఎప్పుడో?
- పోరు కొనసాగుతోంది... పరిష్కారం కనిపించట్లేదు



# శాంతి మాటల్లోనే..గోల గన్స్‌లోనే



## నాలుగేళ్లయినా ముగియని ఉక్రెయిన్ యుద్ధం

- నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఘర్షణ... ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై భారీ ప్రభావం
- లక్షల ప్రాణనష్టం, కోట్లాది వలసలు... శాంతి చర్చలు మాత్రం నిలిచిపోయినవే
- ఆంక్షలు, ఆయుధ సహాయం మధ్య మరింత ముదురుతున్న సంక్షోభం
- రష్యా పట్టుదల -- ఉక్రెయిన్ ప్రతిఘటన... మధ్యలో ప్రజల బాధలు
- నాటో జోక్యం, భద్రతా భయాలు... రాజీకి దూరంగా ఇరు దేశాలు
- యుద్ధం ఐదో సంవత్సరంలోకి... ముగింపుపై ప్రపంచం ఆతృత
- మౌలిక సదుపాయాల నాశనం, ఆర్థిక పతనం ... యూరప్ భద్రతపై ప్రభావం
- సరిహద్దుల పోరు గ్లోబల్ రాజకీయ పోటీగా మారింది
- చర్చలే పరిష్కారం అంటున్న విశ్లేషకులు... కానీ పరిస్థితి స్థిరంగా లేదు
- ప్రపంచ శాంతికి సవాల్‌గా నిలిచిన ఉక్రెయిన్ సంక్షోభం

నేటిధాత్రి డెస్క్ :
ప్రపంచంలో ఏ యుద్ధాన్ని పరిశీలించినా చివరకు నష్టపోయేది సాధారణ ప్రజలేనన్న నిజం మళ్లీ స్పష్టమవుతోంది. ఆర్థిక వ్యవస్థలు దెబ్బతింటాయి, దేశాలు అప్పుల్లో కూరుకుపోతాయి, కానీ రాజకీయ-సైనిక శక్తి పోటీలు మాత్రం ఆగవు. ఈ వాస్తవాన్ని నాలుగేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరింతగా రుజువు చేస్తోంది. ఫిబ్రవరి 24తో యుద్ధం ఐదో సంవత్సరంలోకి అడుగుపెట్టినా ముగింపు మాత్రం కనిపించడం లేదు. 2014లోనే ప్రారంభమైన విభేదాలు 2022లో పూర్తి స్థాయి యుద్ధంగా మారాయి. ఐరోపాలో రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఇంతకాలం కొనసాగిన ఘర్షణగా ఇది చరిత్రలో నిలిచింది.

### యుద్ధానికి నేపథ్యం

సోవియట్ యూనియన్ విఘటన తర్వాత భౌగోళిక-రాజకీయ ప్రభావం తగ్గిపోతుందనే భయంతో వ్లాదిమిర్ పుతిన్ నేతృత్వంలోని రష్యా తన భద్రతా ఆందోళనలు వ్యక్తం చేస్తూ వచ్చింది. మరోవైపు పాశ్చాత్య దేశాలకు చేరువవుతూ వొలోదిమిర్ జెలెన్స్కీ ప్రభుత్వం నాటో సభ్యత్వం దిశగా అడుగులు వేయడం ఉద్రిక్తతలకు దారితీసింది. 2014లో క్రిమియాను రష్యా విలీనం చేసుకోవడం, డాన్‌బాస్ ప్రాంతంలో తిరుగుబాట్లు మొదలుకావడం ఈ ఘర్షణకు పునాది వేశాయి. ఆ తరువాత పరస్పర ఆరోపణలు, సైనిక మోహరింపులు చివరకు యుద్ధానికి దారి తీశాయి.

### మానవ, ఆర్థిక నష్టం

ఈ నాలుగేళ్లలో వేలాది ప్రాణనష్టం జరిగింది. లక్షలాది సైనికులు గాయపడ్డారు లేదా మరణించారు అనే అంచనాలు ఉన్నాయి. కోట్లాది ప్రజలు తమ నివాసాలను వదిలి వలస వెళ్లాల్సి వచ్చింది. ఉక్రెయిన్ జనాభాలో గణనీయ భాగం విదేశాలకు తరలిపోయింది.
మౌలిక సదుపాయాలపై దాడులతో విద్యుత్, పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. మరోవైపు రష్యాపై పాశ్చాత్య దేశాలు భారీ ఆంక్షలు విధించాయి. ఈ చర్యల ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు, ఆహార సరఫరాలపై పడింది.

### అంతర్జాతీయ రాజకీయ ప్రభావం

అమెరికా సహా పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధాలు, ఆర్థిక సహాయం అందించగా, రష్యా తన సైనిక వ్యూహాన్ని మార్చుకుంటూ ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఇరు దేశాలు తమ తమ విజయాలను ప్రకటించుకుంటున్నప్పటికీ వాస్తవనష్టాలపై స్పష్టత లేదు. మాజీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యుద్ధాన్ని ముగిస్తానని ప్రకటించినా పరిష్కారం కనిపించలేదు. ఆంక్షలు, ప్రతిస్పందనలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కూడా ప్రభావితం చేస్తున్నాయి.



### ముగింపు ఎప్పుడు?

ప్రస్తుతం రష్యా ఆక్రమించిన ప్రాంతాలను వదులుకోవడానికి సిద్ధంగా లేదు. ఉక్రెయిన్ భూభాగ సమగ్రతపై రాజీకి రావడం లేదు. నాటో విస్తరణ, భద్రతా హామీలు, సరిహద్దు నియంత్రణలపై విభేదాలు కొనసాగుతున్నాయి.
విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం -యుద్ధం ముగియాలంటే ఇరు దేశాలు ప్రత్యక్ష చర్చలకు రావాల్సిందే. బాహ్య శక్తుల జోక్యం తగ్గి రాజకీయ రాజీ కుదిరితేనే శాంతి సాధ్యం. లేదంటే ఈ సంక్షోభం ఇంకా కొనసాగుతూనే ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు.

**సారాంశం:**
నాలుగేళ్లు గడిచినా యుద్ధం నిలవలేదు... గెలుపోటముల కంటే ఎక్కువగా మానవ నష్టం మిగిలింది. శాంతి చర్చలే ఏకైక మార్గమని ప్రపంచం మరోసారి గుర్తుచేసుకుంటోంది.



# గతం కన్నా దృఢంగా అమెరికా ఆర్థిక వృద్ధి

- దేశాన్ని మరింత దృఢంగా నిర్మించడమే లక్ష్యం
- సాదాసీదా స్థాయి నుంచి సుదృఢ అమెరికాను నిర్మించా
- పౌరుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం
- ఇరాన్ అణు కార్యాక్రమాలతో అప్రమత్తంగా ఉన్నాం
- తన పాలనా ప్రయాణం యుగాలకు మలుపు
- స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ సుదీరఘ ప్రసంగం

వాషింగ్టన్, నేటిధాత్రి:
అమెరికా గతంలో కన్నా దృఢంగా, మెరుగ్గా, సుసంపన్నంగా మారిందని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇది అమెరికాకు స్వర్ణయుగం అని ఆయన వెల్లడించారు. మంగళవారం స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇది చారిత్రాత్మక కాలంగా అభివర్ణించారు. తన పరిపాలన ప్రయాణం.. యుగాలకు మలుపుగా ఉంటుందని తెలిపారు. దేశ ఆర్థికాభి వృద్ధి పరుగులు పెడుతుందన్నారు. భవిష్యత్తులో దేశాన్ని మరింత మెరుగు పరుస్తామని ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే జాతీయ పునరుజ్జీవం, ఆర్థిక వృద్ధితోపాటు ప్రపంచ ప్రభావంపై దృష్టి సారించినట్లు డొనాల్డ్ ట్రంప్ వివరించారు. ప్రపంచ స్థాయిలో అమెరికా మెరుగుపడిందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల వరకు అమెరికా సాదాసీదాగా ఉండేదని.. కానీ ప్రస్తుతం ప్రపంచంలోనే అగ్ర భాగాన నిలిచిందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం.. ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్‌ను పురుషుల హాకీ ఒలింపిక్స్ విజేత కానర్ హెల్లెబ్యూక్‌కు ప్రదానం చేయనున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గత తొమ్మిది మాసాల్లో అమెరికాలోకి ప్రవేశించిన అక్రమ వలసదారులు శాతం సున్నాకు చేరిందని పేర్కొన్నారు. 2028లో ఒలింపిక్స్‌కు అమెరికా వేదిక కానుందని ప్రకటించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వాన్ని నిర్మిస్తున్నామని ప్రజలకు భరోసా ఇచ్చారు. పౌరుల సంక్షేమానికే తమ తొలి ప్రాధాన్యమన్నారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్‌తో అమెరికన్లకు ఉపశమనం కలిగిందన్నారు. అలాగే సరిహద్దు భద్రత, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పూర్తిగా నిరోధించామని ట్రంప్ చెప్పారు. దేశంలోని ఆర్థిక అంశాల ను సైతం ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. గ్యాస్ ధరలు తగ్గించామని.. ఆ తర్వాత అంటే.. మూడు నెలల్లో యూఎస్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుందన్నారు. తమ కొత్త స్నేహితుడు, భాగస్వామి అయిన వెనిజులా నుంచి 80మిలియన్ బ్యారెళ్ల చమురును తీసుకున్నామని ఆయన వివరించారు. ఇదంతా ఆ దేశ నాయకుడు నికోలస్ మదురోను పదవీచ్యుతుడిని చేసిన నాటినుంచి నేటివరకు ఇది చోటు చేసుకుందన్నారు. దాంతో అమెరికా చమురు ఉత్పత్తి రోజుకు 60 వేల బ్యారెళ్ల మేర పెరిగిందని సోదాహరణగా విపులీకరించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో చేసిన ప్రతిజ్ఞ.. డ్రిల్, బేబీ, డ్రిల్‌ను ట్రంప్ ఉటంకించారు. వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ హిల్‌లో ఉభయసభలను ఉద్దేశించి ఆయన అతి సుదీర్ఘ ప్రసంగం చేశారు. సుమారు గంటా 50 నిమిషాల పాటు ట్రంప్ మాట్లాడారు. తన ప్రసంగాల్లో ఇదే అతిసుదీర్ఘమైందిగా రికార్డుకెక్కింది. 2000 సంవత్సరంలో అప్పటి అధ్యక్షుడు బిల్ క్లింటన్ అత్యధికంగా 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఇప్పుడు ఆ రికార్డును ట్రంప్ బ్రేక్ చేశారు. గత ఏడాది మార్చిలో కూడా ట్రంప్ సుమారు 100 నిమిషాల పాటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన విషయం తెలిసిందే. ట్రంప్ తన ప్రసంగంలో ఎక్కువగా ఆర్థిక ఎజెండా గురించి ప్రస్తావించారు. ఇక ఇరాన్ అంశంలో వార్నింగ్ ఇచ్చారు. వాస్తవానికి ఆ సమస్యను దౌత్యం ద్వారా పరిష్కరించేందుకు ఇష్టపడుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. కానీ అణ్వాయుధాలను సమీకరిస్తున్న ఇరాన్ వైఖరిని మాత్రం ట్రంప్ ఖండించారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ విరమించుకోవాలన్నారు. అమెరికాను తాకే క్షిపణులను ఇరాన్ డెవలప్ చేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. కానీ దీనిపై ఆయన తన ప్రసంగంలో ఎటువంటి ఆధారాలను బయటపెట్టలేదు. యురోప్‌కు ప్రమాదంగా మారే కొన్ని మిస్సైల్స్‌ను ఇప్పటికే ఇరాన్ డెవలప్ చేసిందన్నారు. ఇతర దేశాల్లో ఉన్న అమెరికా బేస్‌లను కూడా టా÷-గ్గ÷ట్ చేసే రేంజ్ ఇరాన్‌కు ఉందన్నారు. ఇక అమెరికా భూభాగానికి చేరుకునే స్థాయికి తగ్గ క్షిపణులను కూడా ఇరాన్ అభివృద్ధి చేస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. మిడిల్ ఈస్ట్‌పై ట్రంప్ ఎక్కువగా ఫోకస్ చేయడం వల్ల.. ఇరాన్‌తో యుద్ధానికి ఆ దేశం సిద్ధం అవుతుందేమో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే తాము ఇచ్చిన డిమాండ్లను ఒకవేళ ఇరాన్ అంగీకరించకపోతే, అప్పుడు ట్రంప్ అనుకున్నంత పనిచేసే అవకాశాలు ఉన్నాయి. గత ఏడాది ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలపై దాడి చేశామని, ఆ దాడి వల్ల ఆ దేశ న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్ స్తంభించినట్లు ట్రంప్ చెప్పారు. న్యూక్లియర్ వెపన్ అంశంలో ఇరాన్ ఇంకా ఎటువంటి హామీ ఇవ్వలేదన్నారు. అణ్వాయుధాలను తయారు చేయమన్న వ్యాఖ్యలు ఇంకా ఇరాన్ నుంచి రావడం లేదన్నారు.

# విరోష్ జంటకు ప్రధాని శుభాకాంక్షలు

## విషెష్ చెబుతూ మోడీ లేఖ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మరికొన్ని గంటల్లో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. వీరి వివాహం ఉదయ్ పూర్ లో జరగనుంది. రష్మిక, విజయ్ వివాహం రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్ లో ఉన్న ఐటీసీ హోటల్లో గ్రాండ్ గా జరగనుంది. వారి వివాహ వేదిక వద్ద మూడు అంచెల భద్రతను మోహరించినట్లు తెలుస్తోంది. స్థానిక పోలీసులు, హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం, అంతర్జాతీయ భద్రతా మధ్య ఈ వేడుక జరగనుంది. వీరి వివాహానికి కొద్దిమంది అతిథులు మాత్రమే హాజరుకానున్నారు. అంబానీకి కుటుంబం విజయ్ దేవరకొండ వివాహానికి హాజరు కానున్నారు. ఇప్పటికే అంబానీ ఫ్యామిలీ ఉదయ్ పూర్ కు చేరుకుంది. అదేవిధంగా విజయ్ దేవరకొండ , రష్మిక వివాహానికి శుభాకాంక్షలు తెలుపుతూ.. ప్రధాని మోడీ లేఖ రాశారు. ఫిబ్రవరి 26 న విజయ్ , రష్మిక వివాహం జరగనుంది. కాబోయే వధూవరులకు మోడి శుభాకాంక్షలు తెలిపారు. సప్తపదితో జీవితాంతం స్నేహంతో వర్ధిల్లాలని ఆశీస్సులు అందజేశారు. అలాగే విజయ్ రష్మిక జీవితం అద్భుతంగా ఉండాలని కోరుకుంటూ.. పరస్పరం గౌరవం, ప్రేమ, బాధ్యతలను పంచుకోవాలని మోడి సూచించారు. కాగా విజయ్, రష్మిక వివాహానికి కేవలం 100 మంది అతిథులను మాత్రమే ఆహ్వానించారు. అతిథులు, సన్నిహితుల కోసం మార్చి 4న హైదరాబాద్ లో రిసెప్షన్ నిర్వహించనున్నారు. అభిమానుల కోరిక మేరకు తమ పెళ్లి వేడుకకు 'విరోష్' అని పేరు పెట్టినట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

# యూత్ కాంగ్రెస్ నేతల అరెస్ట్ సిగ్గుచేటు

## కేంద్రం చర్యను తప్పుపట్టిన ప్రియాంక



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ యువ నేతలు భారత్- అమెరికా ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ చొక్కాలు విప్పి నిరసన తెలిపారు. సమ్మిట్‌లో నిరసన చేసిన కాంగ్రెస్ నేతల్ని పోలీసులు అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ నేత, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టు సిగ్గుచేటని ఆమె ధ్వజమెతారు. 'సత్యం కోసం, శాంతియుత, అహింసాయుత ప్రతిఘటన మనం గర్వించదగిన వారసత్వం. ఇది మహాత్మాగాంధీ, లక్షలాది మంది భారతీయుల పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చింది. ప్రపంచ ఒత్తిడికి తలొగ్గి భారతదేశ ప్రయోజనాలతో రాజీపడిన ప్రధానికి, ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వరం పెంచడం 1.4 బిలియన్ల భారతీయుల ప్రయోజనాలకు మంచిది. ప్రజల గొంతును పెంచినందుకు యూత్ కాంగ్రెస్ సభ్యులపై తీసుకున్న చర్య తీవ్రంగా ఖండించదగినది. సిగ్గుచేటైన విషయం. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ యొక్క నిర్భయ సైనికులకు దృఢంగా అండగా నిలుస్తుంది'అని ఆమె బుధవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పేర్కొన్నారు. చేశారు. అని ప్రియాంక ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా ఎఐ సదస్సులో షర్ట్ విప్పి నిరసన తెలిపిన ఘటనకు కీలక సూత్రధారిగా భావించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదరు భాను చిబ్‌ను మంగళవారం అరెస్టు చేశారు. ఉదరు భానుతోపాటు మరో ఆరుగురు కాంగ్రెస్ కార్యకర్తల్ని అరెస్టు చేసి.. వారిపై అల్లర్లకు పాల్పడినట్లు పోలీసులు అభియోగాలు మోపారు.

# వైభవంగా బ్రహ్మోత్సవాలు

## రామావతారంలో హనుమంత వాహన సేవలో నారసింహుడు



యాదగిరిగుట్ట, నేటిధాత్రి:
యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు బుధవారం ఉదయం శ్రీరామ అలంకారంలో హనుమంత వాహన సేవపై యాదగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారు ఆలయ తిరు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. నయన మనోహరంగా స్వామివారు అలంకార సేవపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని ఈ సందర్భంగా అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద మంత్రలు, వేదపారాయణలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు సేవ పై ఊరేగారు. రాత్రి స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. దీనికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్తర మాడవీధుల్లో ప్రత్యేకమైన కల్యాణ వేదికను సిద్ధం చేశారు. వీవీఐపీ, వీఐపీ, ఇతర భక్తులు స్వామి వారి కల్యాణాన్ని వీక్షించే విధంగా ప్రత్యేకమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. కొండపైన పలు ప్రాంతాల్లో ఎల్ ఈ డీ స్క్రీన్లను ఉంచారు. ఈ సేవలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ భవానీ శంకర్, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, ఆలయ అధికారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ్‌పూర్‌లో విరోష్ పెళ్లిసందడి

## హాజరవుతున్న అంబానీ కుటుంబం



ఉదయ్‌పూర్, నేటిధాత్రి:
టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ,రష్మిక మందన్న వివాహ వేడుకలు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఘనంగా కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 26న జరగనున్న ఈ ప్రైవేట్ వెడ్డింగ్‌కు సంబంధించిన ప్రీవెడ్డింగ్ వేడుకలు ఇప్పటికే పీక్స్‌కు చేరుకున్నాయి. కేవలం 100 మంది అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరగనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రముఖ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ కుటుంబం ఉదయ్‌పూర్‌కు చేరుకోవడంతో జోరుగా చర్చ మొదలైంది. ఆయనతో పాటు నీతా అంబానీ, కోకిలాబెన్ అంబానీ, ఆకాశ్ అంబానీ, శ్లోకా అంబానీ కూడా వచ్చినట్లు ప్రచారం సాగింది. దీంతో అంబానీ కుటుంబం విరోష్ వెడ్డింగ్‌కు హాజరవుతున్నారన్న వార్తలు వైరల్ అయ్యాయి. అయితే తాజా సమాచారం ప్రకారం అంబానీ కుటుంబం ఉదయ్‌పూర్ సందర్శనకు ఈ వివాహంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టమైంది. ఉదయ్‌పూర్ సమీపంలోని నాథ్‌ద్వారాలో ఉన్న శ్రీనాథ్ జీ ఆలయంలో దర్శనం కోసం అంబానీ కుటుంబ సభ్యులు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆలయం వద్ద తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు వాటిని విరోష్ వెడ్డింగ్‌కి అటాచ్ చేశారు. అయితే ఇది కేవలం యాదృచ్ఛికమేనని, పెళ్లికి సంబంధం లేదని సమాచారం. ఈ సెలబ్రిటీ వివాహం పూర్తిగా ప్రైవేట్ వేడుకగా జరుగుతోంది. ఇప్పటికే ఉదయ్‌పూర్ విమానాశ్రయంలో కనిపించిన వారిలో దర్శకుడు తరుణ్ భాస్కర్, నటి ఈషా రెబ్బా, నటి ఆషికా రంగనాథ్, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తదితరులు ఉన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా హాజరయ్యే అవకాశమున్నట్లు టాక్ వినిపిస్తోంది.వివాహ విందు పూర్తిగా దక్షిణాది శైలిలో ఉండబోతోందని సమాచారం. అతిథులకు అరిటాకుల్లో భోజనం వడ్డించనున్నారు. ప్రత్యేకంగా కొబ్బరి నీళ్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి సరదా క్రీడలతో సందడి చేశారు. ఫిబ్రవరి 26, 2026న ప్రధాన వివాహం జరగనుండగా, సినీ పరిశ్రమ స్నేహితుల కోసం మార్చి 4న ప్రత్యేక విందు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. మొత్తానికి, అంబానీలు ఉదయ్‌పూర్‌లో ఉన్నారన్న విషయం నిజమే అయినప్పటికీ, అది విజయ్ దేవరకొండ,రష్మిక మందన్న పెళ్లితో సంబంధం లేదని సమాచారం.

# ఆస్పత్రి నుంచి శరద్ పవార్ డిశ్చార్జ్



ముంబయి, నేటిధాత్రి:
ఇటీవల అనారోగ్య కారణాల రీత్యా చికిత్స కోసం ఎన్‌సిపి నేత శరద్‌పవార్ పూనెలోని రూబీ హాల్ ఆసుపత్రిలో చేరారు. డీహైడ్రేషన్‌కు గురైన ఆయన్ను కుటుంబ సభ్యులు ఆదివారం ఈ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడడంతో బుధవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం శరద్‌పవార్ బాగానే ఉన్నారు. అందుకే ఆయనను డిశ్చార్జ్ చేశాం. రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించాం అని రూబీ హాల్ ఆసుపత్రి చీఫ్ కార్డియాలజిస్ట్, ఛైర్మన్ మేనేజింగ్ ట్రస్టీ అయిన డాక్టర్ పర్వేజ్ గ్రాంట్ అన్నారు. ÷ూగా, శరద్‌పవార్ ఈ నెల్లోనే ఫిబ్రవరి 9న ఛాతి ఇన్ఫెక్షన్ వల్ల ఇదే ఆసుపత్రిలో చికిత్స కోసం చేరారు. ఆరోగ్యం మెరుగుపడగానే ఆయన ఫిబ్రవరి 14న డిశ్చార్జ్ అయ్యారు.

# 2019 ఈస్టర్ బాంబు పేలుళ్ల కేసు

## శ్రీలంక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ అరెస్ట్



కొలంబొ,నేటిధాత్రి:
2019 ఈస్టర్ బాంబు పేలుళ్ల కేసులో శ్రీలంక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం తెల్లవారుజామున రాజధాని శివారులో రిటైర్డ్ మేజర్ జనరల్ సురేష్ సల్లేను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈస్టర్ ఆదివారం పేలుళ్లకు కుట్ర పన్నడం, సహాయం చేయడం మరియు ప్రోత్సహించినందుకు ఆయనను అరెస్ట్ చేశారని అన్నారు. గోటబయ రాజపక్స అధ్యక్షుడైన తర్వాత 2019లో స్టేట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ (ఎస్‌ఐఎస్) చీఫ్‌గా సురేష్ పదోన్నతి పొందారని, ఆత్మాహుతి బాంబుదాడులకు సహకారం అందించారని దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. సురేష్ ఇస్లామిక్ బాంబర్లతో సంబంధం కలిగి ఉన్నాడని, దాడికి ముందు వారిని కలిశారని బ్రిటన్ మీడియా 2023లో వెల్లడించింది. ఆ ఏడాది జరిగిన అధ్యక్ష ఎన్నికలను రాజపక్సకు అనుకూలంగా ప్రభావితం చేసేందుకు ఈ దాడిని కొనసాగించేందుకు ఆయన అనుమతించాడని ప్రజావేగు ఒకరు మీడియాకు తెలిపారు. 2019లో ఈస్టర్ పండుగ సమయంలో దేశవ్యాప్తంగా జరిగిన బాంబు పేలుళ్లలో 45మంది విదేశీయులు మరణించగా, 500మందికి పైగా గాయపడిన సంగతి తెలిసిందే.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999